HYDERABAD EDITION

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

పీనస్ ఎలెక్ట్రిక్ వాటర్ హీటర్స్
తక్కువ వ్యవధిలో వేడినీరు, మన్నిక ఎక్కువ, ఖర్చు తక్కువ
25 నుండి 100 లీటర్ల కెపాసిటీలో లభించును.
పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్,
(H. O.) అబ్బీసెట, విజయవాడ—10.
బ్రాంచీలు: వైజాగ్, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు & గుంటూరు.

హైదరాబాదు
సోమవారం
2-2-1976

THE ANDHRA PATRIKA
Regd.H/HD-231

304967

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

సంపుటం: 62
సంచిక: 297
పుటలు: 6
వెల: 25 పైసలు

పగటి వలె వెలుగు పొందుటకు!
బెంగాల్ లాంపులపారి ఫ్లూరెసెంట్ ట్యూబులు
జి. వి. పరశురామ్ & కంపెనీ

మృతవీరుల సంస్మరణ దినంనాడు రాజ్‌ఘాట్‌లో మహాత్మునికి రాష్ట్రపతి పుష్పాంజలి ఘటించారు. ప్రార్థనల్లో పాల్గొన్న ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, తదితర ప్రముఖులు చిత్రంలో వున్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్‌లో సమైక్యత: రాష్ట్ర నాయకత్వానికి వి.బి.రాజు సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 1: రాష్ట్ర కాంగ్రెసు వాదులలో ఏరకమైన అసంతృప్తికీ, నిస్పృహకు తావివ్వకుండా, పార్టీలో సమైక్యతను తేవడానికి నాయకత్వం కృషి చేయు అని అఖిల భారత కాంగ్రెసు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వి. బి. రాజు నేడిక్కడ రాష్ట్ర నాయకత్వాన్ని కోరారు.

ఏ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శిగా నియమింపబడిన సందర్భాన్ని పురస్కరించుకొని, ప్రదేశ్ కాంగ్రెసు సంఘం జరిపిన సన్మానానికి సమాధానమిస్తూ, తొంభై సంవత్సరాల బృహత్తర చరిత్రతో ఒక ప్రజా ఉద్యమంగా రూపొందిన కాంగ్రెసు పార్టీకి ప్రత్యామ్నాయంగా ఇప్పట్లో ఇంకొక పార్టీ ఉద్భవించే అవకాశాలు కనిపించడం లేదనీ, అందువల్లనే సమ సమాజ నిర్మాణ మార్గంలో దేశాన్ని ముందుకు నడపడంలో కాంగ్రెసు పార్టీపైన వున్న గురుతరబాధ్యతను గమనించి, పార్టీని మరింత సంఘటిత పరచుకొనడానికి త్వరపడవలసి వున్నదని శ్రీ రాజు ఉద్ఘాటించారు. "అందువల్లనే పార్టీలో వ్యక్తిగత విదేభిప్రాయాలను విస్మరించవలసిన సమయం వచ్చింది ఒకరిపై నొకరు దుమ్మెత్తుకునే సంకుచిత మనస్తత్వం పోవాలి. ఈ వాతావరణం ఏర్పరచడంలో అధికారంలో లేనివారి కన్నా పదవిలో వున్న వారిపైన ఎక్కువ బాధ్యత వుందని మనని చేస్తున్నాను" అని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో వున్నవారు తాము మంచి పనులు చేస్తున్నామనీ, వ్యాయంగా వ్యవహరిస్తున్నామనీ తృప్తి పడి లాభం లేదనీ, ఆ తృప్తి ప్రజల్లోనూ, పార్టీలోనూ రావాలనీ, ఆరకంగా విశ్వాసం కల్గిస్తూ తమపై ఏవిధమైన అపోహలు గానీ, విమర్శ గానీ వుంటే దానిని గుర్తించి నడుచుకోవడం కూడా చాలా అవసరమని ఆయన చెప్పారు.

గాంధి భవనంలో జరిగిన ఈ సభకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ అధ్యక్షత వహించారు. శ్రీ వెంకట నారాయణ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, కేంద్ర మంత్రులు శ్రీ కొత్త రఘురామయ్య, శ్రీ ఏ. సి. శర్మ, శ్రీ జి. వెంకట స్వామి, రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు పిడతల రంగారెడ్డి, జె. చొక్కారావు, టి. అంజయ్య, శాసన మండలి అధ్యక్షులు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య, పార్లమెంటుసభ్యుడు శ్రీ సెండేకంటి వెంకట సుబ్బయ్య ప్రసంగిస్తూ, సామాన్య కాంగ్రెసు కార్యకర్త స్థాయినుంచి గత మూడున్నర దశాబ్దాలుగా పలు హోదాల నందుకొనిఅధికారంలో వున్నా, లేకున్నా, పార్టీ సిద్ధాంతాలకు అంకితమై, అకుంఠిత దీక్షతో నిరంతరాయంగా శ్రీ రాజు చేస్తున్న ప్రజా సేవను కొనియాడారు.

రాగద్వేష రహితంగా, స్థిర సంకల్పంతో దేశ సమగ్ర పురోభివృద్ధినే కాంక్షించి శ్రీ రాజు పని చేశారనీ, తెలుగు ప్రజల సమైక్యతనే ఆయన ఎప్పుడూ వాంఛించారనీ, కాంగ్రెసు పార్టీ లవవేశమైనా రాష్ట్రంలో ప్రజలకు ప్రగతిని సాధించిందంటే ఆమనత చాలావరకు పి. వి. సి. సి.కి వెనుక వుండి మార్గదర్శకత్వం వహిస్తున్న శ్రీ రాజుకు దక్కుతుందనీ శ్రీ వెంకటనారాయణ అన్నారు.

రాష్ట్రంలోని కాంగ్రెసు వాదులు ఏ హోదాలో వున్నప్పటికీ, బేదాభిప్రాయాలు మరచి, "ఒకరి కాలు మరొకరు లాగకుండా" ప్రజాభ్యుదయం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఐక్యంగా పని చేయడానికి తోడ్పడాలని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు కోరుతూ అసూయాద్వేషాలకు అతీతంగా, నిస్వార్థంగా దేశసేవ చేస్తున్న శ్రీ రాజుగారి ఏ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శిత్వంలో ఈ మంచి సాంప్రదాయం పెంపొందుతుందని ఆశిస్తున్నానన్నారు.

సమస్యలను కృష్ణంగా అవగాహన చేసుకుని, ఎప్పుడూ మరుకుగా పనిచేస్తుండడం శ్రీ రాజులో వున్న ఒక ప్రత్యేకత అని శ్రీ కొత్త రఘురామయ్య ప్రశంసించారు. తామందరమూ మనసులు కలసివమనుషులం గనుక ఏ. ఐ. సి. సి. కార్యదర్శిగా శ్రీ రాజు వున్న కాలంలో ఆంధ్రప్రదేశ్‌కు మంచి భవిష్యత్తు వుంటుందనుకుంటున్నా మని ఆయన చెప్పారు.

"శ్రీ రాజుగారికీ (ఆపదవిలో) అంతకు ముందు వున్నవారికీ ఒక తేడావుంది. ఈ వేదికపైన ఎందరికోసన్మానాలు జరిగాయి. కానీ వాటిటి నన్నుపిలవలేదు. కనుక వారికి ఆ పదవులు సిలభలేదు. మరి శ్రీ రాజుగారి సన్మానానికి పిలిచాము గనుక క్రొత్తగా ఆయన కొచ్చిన పదవివిరకాలం వుంటుంది ఆయన ఒకటి జ్ఞాపకముంచు కోవాలి. తాను ఏ. ఐ. సి. సి. అధ్యక్షునిగా కూడా అయిపోతాననే ప్రచారం చేసుకుంటే ఆయనకు కూడా దొరికింది కాస్తా పోతుంది. కొంప ముణుగుతుంది' అని శ్రీ రఘురామయ్య చమత్కరించారు.

దేశంలో కాంగ్రెసు ప్రతిష్ఠ పెరగాలంటే, ప్రజలకు మరింత సన్నిహితంగా పనిచేయాలంటే, పని జరగడం ముఖ్యంగానీ, బాధ్యతలను ఇతరులపై త్రోసి వేయడం, నినాదాలు ఉపన్యాసాలు చేయడం కాదని, శ్రీ రాజు తమ ప్రసంగంలో అన్నారు. "ఆర్థిక సాంఘిక, చైతన్యం రాకపోతే దేశంలోఅశాంతి తప్పదు. ప్రజా స్వామ్యం ప్రమాదంలో పడుతుంది" అని హెచ్చరిస్తూ, అత్యవసర పరిస్థితిలో ప్రజల్లోనే గాక, కాంగ్రెసు వాదుల్లో కూడా క్రమశిక్షణ రావాలని, మరువ రాదనీ, మనస్తత్వం, అధికారం నుంచి ప్రజాసేవ వైపు మరలాలనీ ఆయన కార్య కర్తలకు విజ్ఞప్తి చేశారు

శ్రీరాజుకు ప్రారంభంలో పలు సంస్థల పక్షాన పుష్పమాలలు సమర్పించారు. అసంఖ్యాకంగా సభకు హాజరయిన ప్రజలతో గాంధి భవన్ క్రిక్కిరిసి పోయింది. అనేకమంది రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు హాజరయిన వారిలో వున్నారు.

రాజధానిలో స్వాగతం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 1: అఖిల భారత కాంగ్రెసు సంఘం ప్రధాన కార్యదర్శిగా క్రొత్తగా నియమింప బడిన తరువాత మొట్టమొదటి సారిగా శ్రీ వి. బి. రాజు నేటిమధ్యాహ్నం ఇక్కడికి విమానంలో వచ్చినపుడు బేగంపేట విమానాశ్రయంలో అఖండ స్వాగతం లభించింది.

విమానాశ్రయంలో శ్రీ రాజుకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మంత్రులు శ్రీయుతులు పిడతల రంగారెడ్డి, జె. చొక్కారావు, లుకలాపు లక్ష్మణదాసు, వి. పురుషోత్తమరెడ్డి యన్. వెంకట్రామ రెడ్డి టి. అంజయ్య, అహీద్‌పాషా, కె. వి. కేశవులు, శాసనసభాపతి శ్రీ రేబాల దశరథరామి రెడ్డి, ఉప సభాపతి శ్రీ రహ్మాత్‌ఆలీ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ ప్రధాన కార్యదర్శులు శ్రీ టి. హయగ్రీవాచారి, టి.వెంకట్రామయ్య అనేకమంది పార్లమెంటు సభ్యులు, శాసనసభ, శాసన మండలి సభ్యులు, అనేక మంది ఇతర కాంగ్రెసు వాదులు, యువజన కాంగ్రెసు నాయకులు, కార్యకర్తలు స్వాగతం చెప్పారు. శ్రీరాజు విమానాశ్రయం నుంచి బయటికి రాగానే కాంగ్రెసు వాదులు అభినందనలు తెలిపి, పుష్పమాలలముంచెత్తారు.

అక్కడినుంచి శ్రీ రాజు ముఖ్యమంత్రి తన గౌరవార్థం గ్రీన్‌లాండ్స్‌లో ఇచ్చినవిందులో పాల్గొన్నారు. నేడే ఢిల్లీ నుంచివచ్చిన కేంద్రపార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ క్రొత్త రఘురామయ్య, కేంద్రపరిశ్రమల సహాయమంత్రి శ్రీ వి. సి. శర్మ, శాసన మండలి అధ్యక్షులు శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య ప్రభృతులు కూడా విందు భోజనానికి హాజరయినారు.

సామాజికన్యాయంలో నమ్మకంకల సమస్తప్రజకూ కాంగ్రెస్‌లో స్థానం

ఆర్థిక కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బారువా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: కాంగ్రెస్ పార్టీ విధానాలలోనూ సామాజిక న్యాయంలోనూ విశ్వాసంగల వారిని, పార్టీపట్ల విదేయంగా ప్రవర్తించడానికి సమ్మతించేవారిని పార్టీలో చేర్చుకోడానికి ఎట్టి అభ్యంతరంలేదని, వీరి కోసం పార్టీ తలుపులు ఎప్పుడూ తెరిచే వుంటాయని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. కె.బారువా నేడిక్కడ అన్నారు.

అయితే విశ్వాసం, విదేయతలేని వారందరినీ చేర్చుకుంటే విచ్ఛిన్నకర శక్తులు విజృంభించగలవని ఆయన హెచ్చరించారు. ఈ సమస్యను అతి జాగ్రత్తగా పరిశీలించవలసి వున్నదన్నారు.

20 అంశాల కార్యక్రమంపై జాతీయ సదస్సును ప్రారంభిస్తూ ఈ కార్యక్రమం ప్రారంభం మాత్రమేనని, ముందు ముందు దేశాభ్యున్నతికి దోహదంచేసే అనేక కార్యక్రమాలు రానున్నవని శ్రీ బారువా అన్నారు. ఈ కార్యక్రమంలో జన బాహుళ్యం పాల్గొనేలా చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ సదస్సును సోషలిస్టు విద్యాసంస్థ పార్లమెంటు సభ్యులు శ్రీ శశి భూషణ్ ఏర్పాటు చేశారు. సదస్సుకు కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ సయ్యద్ మీర్ ఖాసిం అధ్యక్షత వహించారు.

యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీ సంజయ్ గాంధి ప్రసంగిస్తూ, కాంగ్రెస్‌వాదులు అతివాద, మితవాద సిద్ధాంతాలపై వచ్చే వివాదాలలో తలదూర్చరాదని ఉద్బోధించారు. ఈ వివాదాలవల్ల చాలా కార్యక్రమాలు ఆడుగునపడిపోతూ వుంటాయని ఆయన అన్నారు.

నిజా నిజాలు తెలుసుకోకుండా కొందరు కాంగ్రెస్‌వాదులు ప్రతిపక్షాల వూరేగింపులలో పాల్గొంటున్నందుకు ఆయన విచారాన్ని వ్యక్తం చేశారు.

ఇందిరాగాంధీ సందేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: 20 సూత్రాల కార్యక్రమాన్ని కేవలం మెచ్చుకున్నంత మాత్రాన సరిపోదని, రంగంలోకి దిగి కష్టపడి పనిచేయడం అవసరమని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

ఈ కార్యక్రమంపై నేడిక్కడ ప్రారంభమైన జాతీయ సదస్సుకు పంపిన సందేశంలో, ఆర్థికంగానూ, సామాజికంగానూ అత్యధిక ప్రాధాన్యం గల అనేక లక్ష్యాలను ఈ కార్యక్రమం సమముం చుంచుతున్నదనీ,వీటిని నెరవేర్చడానికి శ్రమించడం అవసరమని ప్రధాని పేర్కొన్నారు.

హైదరాబాద్ వాతావరణం

హైదరాబాదు, ఫిబ్రవరి 1:— జంటనగరాల వాతావరణం నిన్న ఈవిధంగా వుంది.

గరిష్ఠ ఉష్ణోగ్రత	28	సెం.
కనిష్ఠ "	14	సెం.
గాలిలో తేమ	45	శాతం.

ఏ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శిగా నియమింపబడిన శ్రీ వి. బి. రాజుకు బేగంపేట విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించిన దృశ్యం. చిత్రంలో ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు, కేంద్రమంత్రి శ్రీ కె. రఘురామయ్య ప్రభృతులువున్నారు.

కోటి ఖర్చుతో రాష్ట్రంలో ఉన్ని అభివృద్ధిమండలి

హైదరాబాదు, ఫిబ్రవరి 1: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టిగా ఉన్ని పరిశ్రమాభివృద్ధి మండలిని రు. 1 కోటి ఖర్చుతో ఏర్పాటు చేయగలవని చేనేత పరిశ్రమశాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు నేడు వెల్లడించారు.

ఉన్ని పరిశ్రామికుల, ఉన్ని పారిశ్రామిక సహకార సంఘాల సమావేశంలో మాట్లాడుతూ ఈ మండలికి అయ్యే ఈ ఖర్చును కేంద్రము, రాష్ట్రప్రభుత్వము సమానంగా భరిస్తాయని చెప్పారు. మన రాష్ట్రంలో 87 లక్షల గొర్రెలను పెంపకం చేస్తున్నారని, ఈ వృత్తిపై ఆధారపడిన బలహీన వర్గాల వారిసంఖ్య 40 లక్షలని తెలిపారు. ఈ గొర్రెల 40 లక్షల కిలోగ్రాముల ఉన్నిని ఉత్పత్తి చేస్తున్నారన్నారు.అయితే ఈ ఉత్పత్తిలో ఎనిమిదో వంతు మాత్రమే ఇక్కడ వడికి కంబలీలుగా తయారు చేస్తున్నారని, తతిమాది ఇతర రాష్ట్రాల నుంచి దళారీలు చౌకగా కొనిపేస్తున్నారని చెప్పారు. ఉన్ని పరిశ్రమమండలి ఏర్పాటుతో రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే మొత్తం ఉన్ని ఇక్కడ నాడకం కాగలదని వివరించారు.

కేంద్ర పరిశ్రమాభివృద్ధి శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. సి. శర్మ సమావేశానికి ప్రారంభం చేస్తూ రాష్ట్రంలో ఉన్ని పరిశ్రమాభివృద్ధికి కేంద్రం పద్దతు నిస్తుందని హామీ నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గైకొంటున్న పెక్కు చర్యలు ఈ ఉన్ని వ్యాపారంపై ఆధారపడిన వారి ఆదాయం పెంపొందించగలదన్నారు.

[బి కాం. పార్టు II, బి ఎస్‌సి (సప్లిమెంటరీ) ఫలితాలు లోపటి పేజీలలో.....

స్థలాభావం వలన గ్రూపుల వారీగా ఉత్తీర్ణులయిన వారి క్రమ సంఖ్యలు ప్రచురించలేకపోతున్నాము. సం]

ప్రాచీన ఋషులు పేకాట ఆడేవారా?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: భారతదేశంలోకి పేకాటను ప్రథమంగా ప్రవేశపెట్టింది మొగల్ చక్రవర్తి బాబర్ అన్నది పదుగురూ యింతవరకూ అనుకుంటున్నమాట. ఈ అభిప్రాయాన్ని గెజిటీర్స్ ఆఫ్ ఇండియా సంపాదకుడు డా. బి. ఎన్. చోప్రా సవాలు చేశారు. మొగల్ పాలనలో జీవితం, లేఖలు అనే పేరిట ప్రాసిన ఒక గ్రంథంలో ఆయన పేకాట భారతదేశంలో అంతకు చాలాకాలం క్రితమే ఉందని సప్రమాణంగా ఋజువు చేశారు. ఇందుకు మొగల్ కాలపు వ్రాతలనే ఆయన సాక్ష్యంగా ఎన్నుకున్నారు.

లక్బర్ ఆస్థానకవి అబుల్ ఫజల్ తన అయినీ అక్బరీ (గ్రంథంలో ప్రాచీనకాలపు ఋషులు పేకాట ఆడేవారనీ, 12 ముక్కలు వుపయోగించేవారనీ ప్రాసిన విషయాన్ని డా. చోప్రా తమ గ్రంథంలో ఉల్లేఖించారు.

దీనినిబట్టి పేకాట భారతదేశంలో ప్రాచీన కాలంనుండీ వున్నదే అన్నవిషయం విదితమవుతున్నది. అయితే మొగలాయి కాలానికి ముందు ఈ 12 పేకముక్కల పేర్లు సంస్కృతంలో వుండేవనీ, అకబర్ కాలంలో మొదటి అయిదు పేకముక్కలకూ సంస్కృతపు పేర్లే అట్టిపెట్టి చివరి ఏడు ముక్కలకు పర్షియన్ పేర్లు పెట్టటం జరిగిందనీ డా. చోప్రా అన్నారు.

మొగల్ కాలంలో పేకముక్కలపేర్లు ఈక్రింది విధంగా వుండేవి. అశ్వపతి, గజపతి, నరపతి, గద్దపతి, ధనపతి, పాద్‌షా—ఐ—క్విమాష్, ఐ—చాంగ్, ఐ—జార్, ఐ—పఖీద్, ఐ—పంషేర్, ఐ—తా, ఐ—గులాం.

జింగూడా బొగ్గు గనిలో క్రొత్త బొగ్గు వరుస

హజారిబాగ్, ఫిబ్రవరి 1: సెంట్రల్ కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్‌కు చెందిన జింగూడా బొగ్గు గనిలో ఇటీవల 153 మీ. మందం గల బొగ్గు ఖనిజం వరుస ఒకటి బయటపడింది.

సంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ బి. ఎన్. పటేరే ఈ విషయం నిన్న నిక్కడ ఒక సమావేశంలో వెల్లడిస్తూ ప్రసంగంలో కల్గ ఇది చాలా దట్టమయిన బొగ్గు వరుసగా వర్ణించారు. భారతదేశం తొలి సారిగా 48 వేల టన్నుల శుభ్రపరచిన నాన్—కోకింగ్ బొగ్గును తైవాన్‌కు పంపగలదని ప్రకటించారు.

జపాన్‌కు బొగ్గు సరఫరా గురించి త్వరలో సంప్రదింపులు ప్రారంభమవుతాయని తెలున్నారు.

రోవరీ హైస్కూల్ విద్యార్థులకవాతు ప్రదర్శన: గవర్నరు ప్రశంస

హైదరాబాద్, ఫిబ్రవరి 1: సికింద్రాబాద్ రాజ్ బహదూర్ స్టేడియంలో రోవరీ హైస్కూలు విద్యార్థులు సమవందుగా ప్రదర్శించిన కవాతు ప్రదర్శనను గవర్నర్ శ్రీ సోహన్ లాల్‌సుఖాడియా తిలకించి బహుమతులు పంపిణీ చేశారు.

తాను దేశంలో యింతవరకు చూడని లూ రకమైన ఉత్సాహ ప్రదర్శనలో యిది ఒకటని గవర్నర్ ప్రశంసించారు.

తమిళనాడుకు మంచి రోజులు: సి. సుబ్రహ్మణ్యం

బొంబాయి, ఫిబ్రవరి 1: డి. ఎం. కె సంస్థాపకుడు శ్రీ సి. ఎన్. అన్నాదురై మరణించిన తరువాత తమిళనాడులో రాష్ట్ర పరిపాలన విధించడం ఆ రాష్ట్రానికి శుభోదయమని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ వ్యాఖ్యానించారు.

డి. ఎం. కె. పరిపాలనలో జరిగిన అవకతవకలు సరిచేసేందుకు అక్కడ ఎంతో జరగాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. సంక్షేమరంగంలో డి. ఎం. కె. కొన్ని విజయాలు సాధించినా, మొత్తంమీద రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా దెబ్బతినిపోయిందనీ, అన్ని స్థాయిలలో పార్టీ ప్రమేయం రాజ్యంగా పరిపాలనా యంత్రాంగం దెబ్బతిన్నదని ఆయన అన్నారు.

తమిళనాడులో రాష్ట్రపతిపాలన విధించి కేంద్రం మంచిపని చేసిందని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం నేడు మదురైలో చేసిన ఒక ప్రకటనలో తెలియచేశారు.

డి. ఎం. కె. పాలనలో రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయి. మైనారిటీ నిబంధనలు దుర్వినియోగపరచబడినాయి. పాలనా యంత్రాంగాన్ని దుర్వినియోగం చేశారు. అడుగడుగునా పాలకుల్లో అవినీతి విపరీతంగా పెరిగిపోయింది అని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం శాసనసభకు లోబడి పని చేస్తుంది. రాష్ట్రపతిపాలన పార్లమెంటు ఆమోదంతో కొనసాగుతుంది. కనుక అది ప్రజాస్వామ్య విరుద్ధచర్య యేమీ కాదు. ప్రజలు దీనిని హర్షించి సమర్థించగలరని దీంలో తమ కెట్టి సందేహంలేదని శ్రీ భక్తవత్సలం పేర్కొన్నారు.

ఇ డిగాంధీ డర్బీ

బొంబాయి, ఫిబ్రవరి 1: నేడు యిక్కడ జరిగిన గుర్రపు పందాలలో కరాంచీ ఇండియన్ డర్బీని గెలుచుకున్నది. ఈ గుర్రంపై జగదీశ్ స్వారి చేశారు.

తమిళనాడు ముస్లింలీగ్

మదరాస్, ఫిబ్రవరి 1: తమిళనాడు ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి రాష్ట్ర శాసన సభను రద్దు చేయటంలో కేంద్రం చర్య పట్ల తమిళనాడు ముస్లిమ్‌లీగు హర్షం ప్రకటించింది. ఈ చర్య సకాలంలో తీసుకోబడిందనీ, తమిళనాడులో అధిక సంఖ్యాక ప్రజలు దీనికి పూర్తి మద్దతు యిస్తారనీ పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ ఏ. కె. బదూర్ నేడిక్కడ జారీచేసిన ఒక ప్రకటనలోపేర్కొన్నారు.

ప్రధానికి ఏ. డి. ఎం. కె. ఎం. పి. అభినందన

తమిళనాడులో రాష్ట్రపతి పాలన విధించినందుకు అన్నా డి. ఎం. కె. కు చెందిన పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. మాతూతేవర్ ప్రధాన మంత్రిని, రాష్ట్రపతిని అభినందించారు

పికాసో చిత్రాలచోరీ

లవినాన్, ఫిబ్రవరి 1: ప్రపంచ ఖ్యాతి గాంచిన చిత్రకారుడు పాబ్లో పికాసో రచించిన 119 చిత్రాలను నిన్నరాత్రి 'స్పానిష్ ఆర్టిస్ట్స్' భవనం నుంచి దొంగిలించారు. తమను ఆటకాయించిన యిద్దరు దొంగలు దారుణంగా వారు చితుక కొట్టారు.

పికాసో 1973 నిర్యాణంలో తమ 91వ ఏట చనిపోయారు. ఆయన జీవితం చివరి రోజులలో 201 చిత్రాలను రచించారు. వాటిలోనే ఈ 119 చిత్రాలు.

జమ్మూలో విపరీతమైన హిమపాతం

జమ్మూ, ఫిబ్రవరి 1: పొడ జిల్లాలో మూడు అంతస్థులంచి ఆడుగు లోతున నిరంతరంగా మంచు పడిపోయి యిక్కడికి అందిన వార్తలను బట్టి తెలియు వచ్చింది. వైష్ణోదేవి కొండపాదమూడా నిరాటంకంగా మంచు పడ్డది. ఒక వైపున పర్వతమొకవైపున మంచు మనుష్యుల్ని యాత్రికులు 2100 మీటర్ల ఎత్తున్న లూ కొండను నిర్మానుష్యమయ్యాయి వార్తలు అందాయి.

జమ్మూ నగరంలో నేడు గరిష్ఠ ఉష్ణోగ్రత 12.7 డిగ్రీలకు దిగింది.



31-1-76 రాత్రి 9-30 గంటలకు విజ్ఞానభారతిలో ప్రత్యేక కార్యక్రమం వినండి.

గుంటూరు ప్రిన్సిపల్ సబ్‌కోర్టు

ప్రకటన O. S. 1/1916

పైనెంబరువ గుంటూరు తలుపులు పత్రంతాలూకాపత్తివల్లి తాలూకా నందిగిరి గ్రామంలోయున్నట్టి డి.నెం414&416 టి.ఎస్.408పస్తీర్ణంయు10-93సెంట్ల (Out of Ac. 32-35 cents in) సేలుపెరకభూమిని I.A No. 2426-75 in O. S. 1/1916 order Dated 24-11-75 ప్రకారం బహిరంగ వేలంద్వారా గుంటూరు ప్రిన్సిపల్ సబ్ కోర్టు నందు 6-2-1976 తేది శుక్రవారం ఉదయం 11-00 గంటల నుండి సదరు కోర్టువారు వేలం వేయుదురు. కొనబట్టి పాటదారులు వచ్చిపాటలు పాడుకొనవలెను. కోర్టువారి వేలం షరతుల ప్రకారం పాటలు జరుగగలవు.

వేలం వాయిదా 6-2-1976

సంకా పూర్ణచంద్రరావు,
అడ్మినిస్ట్రేటివ్ ట్రస్టీ,
గుంటూరు హిందూ సత్రం, గుంటూరు.

నోటీసు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్ (V సర్టిఫికేట్ పాత పరీక్ష పేపర్లు (1957-1973) జవాబులతో (ఎస్. ఎస్. ఎల్. సి. స్టాండర్డ్)1976ముద్రణ నెంబరు.15-పుస్తకాలుకొడిపో,రాజమండ్రి

వేలము ప్రకటన

కె. ఆర్. దేవి చంద్, సబ్ బ్రోకర్, నెం. 10/176 ఎ, తీర్థకుబ్బసేవి, తిరుపతి, లైసెన్స్ నెం: 33. నీరి వద్దనున్న డాయిదా పాయిస్ కుదువ నగలను తిరుపతి, తీర్థకట వీధి నెం. 10/170 పద్ద 13-2-76 తేదీన ఉదయం 10 గంటలనుండి బహిరంగ మ్రుగా యేలం నేయబడును.

నటకల శ్రీరాములు శెట్టి,
ప్రమత్తుడు అనుమతించిన యేలందారు.
నెం:12-6-144 బజారు వీధి చిత్తూరు.

ఆకాశవాణి

సోమవారం - ఫిబ్రవరి 2

హైదరాబాదు-ఎ

ఉ. 6-10 భక్తిరంజని సుమధుర వాద్య రాజరాజేశ్వరి సుప్రభాతం, సుప్రదారు విష్ణు, తరంగం 7-30 చిత్రమిదు 8.30 లతెళ్ళ పల్లికార్జునశర్మ: వయోలిన్.

మ. 12-05 సంగీతమధు: పోలేటి వెంకటేశ్వర్లు: గానం 12-20 హిందీ పాటలు 12-40 వాద్యబృంద కార్యక్రమం 1-30 లతెళ్ళ పల్లికార్జున శర్మ వయోలిన్.

సా. 5-45 లతెళ్ళ పల్లికార్జున శర్మ: వయోలిన్ 7-45 ఈనాటి పిఠపురం 8-00 సప్త విందాం 8-45 లయ సమ్యాయం సుధులై టి. శ్రీనివాస్: మృదంగం 9-30 కర్ణాటక సంగీత సభ (సుబ్రహ్మణ్యనుండి).

హైదరాబాదు-బి

ఉ. 6-40 ఈశ్వర అల్లా తేరేనామ్ హిరాబాయి బరోడేకర్, పసూంద్రకపూర్, బృందగానం, అజీజ్ ఖాన్ అండ్ పార్టీ 9.05 శాస్త్రీయ సంగీత్.

మ. 1-45 వాద్య సంగీత్ 2-00 శాస్త్రీయ సంగీత్ 2-20 ఫిల్మ్‌గానే 2-30 మరాఠీ కార్యక్రమం.

రా. 8-05 ఠుమ్రి, దాద్రా 8-25 శాస్త్రీయ సంగీత్ 8-35 సుగమ్‌సంగీత్ 9-00 హిందూస్థానీ సంగీతం 9-30 సైరంగ్.

యువవాణి

ఉ. 7-05 హిందూస్థానీ సంగీతం పి. ఈశ్వరయ్య: తబ్లా 7-20 యువాని పల్లవి బ్యాండెంట్స్ కొలకు 7-50 పూజా లోకం, చిత్రమిదు 8-30 తిరత్ కలామ్ పిక్.

సా. 5-30 ఉర్దూ కార్యక్రమం 6-10 కర్ణాటక సంగీతం 7-05 మంచి పుంజరి, చిత్రమిదు.

విజయవాడ

ఉ. 6-10 భక్తిరంజని దేవభక్తి గీతాలు, తర్వాత్రలు, నాతియారవాలం 7-30 సంగీత శిక్షణ (జానియర్మకు) 7-45 పద్యపఠనం 8-30 కె. సత్యవతి: గానం

సా. 5-45 అబ్దుల్ కరీంఖాన్: గానం 8-00 గ్రామలక్ష్మి 8-25 రసమాధురి 8-30 వాద్య బృందం 8.40 "ఢీక్ష" నేటి పరిస్థితిపై చిన్న నాటిక 9-15 సుధువన్ హిందీ పరిషత్ విద్యార్థులు రాజమండ్రి విద్యార్థులు సమర్పించు హిందీ కార్యక్రమం 9-30 మనిలీ పట్టణంలో అధ్యాపకుల సమక్షంలో ఏర్పాటైన సంగీత సభ ఎస్. ఎస్. బాల సుబ్రహ్మణ్య శర్మ: గానం తిరుపతి పున్నారావు: వయోలిన్ వి. కనులాకరరావు: మృదంగం.

విశాఖపట్టణం

ఉ. 6-05 భక్తిరంజని శివస్తుతి, ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి, పాడిన భజనలు, పుష్పాంజలి-భక్తిగీతాలు.

మ. 12-05 మధుమంజరి 1-05 చిత్రగుంజన్ 1-30 ఎమ్. సుబ్బులక్ష్మి: గానం (మిగతా కార్యక్రమాలు విజయవాడ వలె).

సా. 5-45 ఎమ్. చంద్రశేఖరన్: వయోలిన్ 8-30 వాద్య సంగీతం టి. కె. జయరామ అయ్యర్ (మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

కడప

ఉ. 7-30 కర్ణాటక సంగీతం: వి.దొరైస్వామి అయ్యంగార్: వీణ 8-30 చిత్ర సంజరి.

మ. 12-05 చిత్రహారి 1-00 సంగీతామృతం శూలమంగళం సోదరీమణులు: గానం.

సా. 5-45 అభిరుచి-ప్రోతలు కోరిన పాటలు 6-25 స్థానిక ప్రకటనలు 6-50 రాయలసీమ ధరలు. వాతావరణం 7-15 పాడి పంటలు రైతుల ప్రశ్నలకు జవాబులు అరటి సాగు నాకు లాభించింది—సి. రమణారెడ్డితో పరిచయం (మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

మద్రాసు-ఎ

ఉ. 8-20 లివేంద్రం ఆర్. ఎస్. మణి: గానం టి. కేశవులు: వయోలిన్, పాల్ఘాట్ కె. కుంజుమణి: మృదంగం.

మద్రాసు-బి

ఉ. 7-25 యూనివర్శిటీ ఆఫ్ ది ఏ.బి.ఆర్. 7-45 జానపద గేయాలు.

మ. 12-40 పాశ్చాత్య సంగీతం1.05 పాశ్చాత్య సంగీతం.

రా. 9-30 తెలుగు కార్యక్రమం సీతాపతి వాక్చిత్రం—సృష్టిలో తీయనిది, నాటిక. రచన: ఆలపాటి, సినిమా పాటలు.

ప్రకటన

వా క్లయింటు కరుంగూలు ఏకాంబర పరశురాముగారి పేర అపావిడ్ షరిపి ఫ్రాయింటి యిచ్చిన క్రయ దస్తావేజు నెం. 2935/1968తేది 6-7-68 శ్రీమతి భర్త పరశు స్వత ముగ్ధ, (భర్త వీరనాగయ్య) కుమ్మరిపాలెము, విజయవాడగారివద్ద కనపడుటలేదనిన్ని, ఎవ్వటనో పోయినదియని చెప్పుచున్నారు. ఆట్టి దస్తావేజులు ఎవరికైనను దొరికినను, ఎవరివద్ద వున్నను, అందువలన ఆట్టివారికి ఎటువంటి హక్కులనీద్దింపకూడదని, ఎట్టి విధముగాను ఎవరైనను దుర్వినియోగము చేసినను అందువలన వా క్లయింటుకు కలిగే నష్టమునకు భాధ్యులు కాగలరని ఇందుమూలముగా అందరికి తెలియజేయడమైనది.

తెన్నేటి భాస్కరరావు, M.A.L.L.B
హనుమాన్‌పేట, విజయవాడ 29-1-76

టెక్నికల్ ఎడ్యుకేషన్

గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారిచే నడపబడుచున్న 1 అగ్రికల్చర్, 2 డ్రాయింగ్ 3. టైపురైటింగ్, 4. టైలరింగ్&ఎంబ్రాయిడరీ లోయర్ గ్రేడ్, హయ్యర్‌గ్రేడ్ టెక్నికల్ పరీక్షలకు తెలుగులో 4 నెలల శిక్షణ. 8వ తరగతి పాస్, పి.యు.సి., ఎస్. ఎస్.సి., మెట్రిక్, ఇంటర్మీడియెట్ పాస్ లేక ఫెయిల్ అయిన విద్యార్థినీ,విద్యార్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. హాస్టలు కలదు. వయసుతో నిమిత్తం లేదు. ఈ కోర్సులు ప్యాసయినవారు అగ్రికల్చరల్ డిపార్టుమెంట్‌లోను,స్కూళ్లలు నందు వంచాయతీసమితులలోను క్రాఫ్ట్ టీచర్స్ ఫీల్డ్‌మెన్‌గను, డ్రాయింగ్ టీచర్సుగాను, కుట్టు పని ఉపాధ్యాయులుగాను,టైపిస్టులుగనుపనిచేసి నెలకు రు. 250 నుండి 350 వరకు జీతం పొందవచ్చును. ఉద్యోగములు గ్యారంటీగా పొంద వచ్చును. అనంతపూరు, మచిలీపట్నం, నిజాయ వాడ,గుంటూరు, నెల్లూరు, కర్నూలు హైదరాబాద్, వరంగల్, కడప, శ్రీకాకుళం, విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడ, కరీంనగర్, చిత్తూరు, మహాబూబ్‌నగర్ మొదలైన సెంటర్లలో పరీక్షలకు హాజరు కావచ్చును

పూర్తి వివరములకు, అప్లికేషన్ నుంకు రు. 2—00 ఎం. ఒ. చేసి పొందవచ్చును.

Pricipal, S. R. T. Institute,
RAZOLE, E. G. Dt. (A. P.)

ఆంధ్రప్రదేశ్ ఫారెస్టు డిపార్టుమెంటు

సాయిల్ కన్సర్వేషన్ డివిజన్
విశాఖపట్టణము.

వేలము నోటీసు

1976—77 సంవత్సరము, విశాఖపట్టణము సాయిల్ కన్సర్వేషన్ ఫారెస్టు డివిజన్‌కు చెందిన, విజయనగరము ఫారెస్టు రేంజి సంబంధించిన , కోనాడలో ఉన్న 50 ఎకరముల విస్తీర్ణము గల జీడిమిడి తోట (కంపార్టు మెంటు నెంబరు 8) (1966) ది. 4—2—1976 తేదీ ఉదయం 11 గంటల నుండి, విశాఖపట్టణము డిస్ట్రిక్టు డివిజనల్ ఫారెస్టు ఆఫీసరువారి కార్యాలయములో విశాఖపట్టణము సాయిల్ కన్సర్వేషను డివిజనల్ ఫారెస్టు ఆఫీసరువారిచే గాని వారి అనుమతిని ఏ యితర అధికారిచే గాని, బహిరంగముగా వేలము వేయబడును.

వివరములు కోరే పాటదారులు విశాఖపట్టణము సాయిల్ కన్సర్వేషన్, డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు వారి కార్యాలయములో గాని దానికి అనుబంధమైన ఫారెస్టు రేంజాఫీసులో గాని (అనగా అరుకు, పాడేరు, మాడుగుల, శృంగవరపుకోట, విజయనగరము మరియు విశాఖపట్టణము రేంజాఫీసులు) స్వయముగా (ఆఫీసు పని చేయు వేళలలో) లేక పోస్టు ద్వారా సంప్రదింపవచ్చును.

(సం) జె. వెంకటయ్య,
డివిజనల్ అటవీ శాఖాధికారి,
సాయిల్ కన్సర్వేషను డివిజన్,
విశాఖపట్టణము.

DIPR No. 169/Advt/76

కేంద్ర పరిశ్రమలు, సివిల్ సరఫరాశాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. శర్మ పట్టు పారిశ్రామికుల పట్టు నేత సహకార సంస్థల సమావేశాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించారు. చిత్రంలో పంచాయతీరాజ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాస్, చేనేత శాఖమంత్రి శ్రీ కె. వి. కేశవులు వున్నారు.

దేశం మారుమూలలకుకూడా కాంగ్రెస్ వ్యవస్థ వ్యాప్తికి కృషి: కార్యకర్తలకు ప్రధాని ఉద్బోధ

న్యూఢిల్లీ, జనవరి 31: కాంగ్రెస్ పట్టి రాజకీయ పార్టీ మాత్రమే కాదని, ప్రజా ఉద్యమమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు పేర్కొంటూ, ఈ పార్టీని మరింత అధికంగా ప్రజలు బలపరచేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

"మనకు అందరి సహకారం కావాలి అంటే దీని అర్థం కాంగ్రెస్‌ను బలోపేత పరచేవారు, దీనికలు తెచ్చేవారిని ఆహ్వానించ మని కాదు. ఇటువంటి శక్తుల విషయములో అప్రమత్తంగా వుండాలి" అని పార్టీ కార్యకర్తలను శ్రీమతి గాంధి హెచ్చరించారు.

జవహర్‌లాల్ నెహ్రూ పేరిట కోటిరూపాయల ఖర్చుతో నిర్మిస్తున్న కాంగ్రెస్‌పార్టీ కార్యాలయ భవనానికి ఇక్కడ శ్రీమతిగాంధి శంకుస్థాపన చేశారు. "జవహర్ భవన్" అని పేరుపెట్టిన ఈ భవనంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం వుంటుంది.

ఈ శంకుస్థాపన ఉత్సవానికి హాజరైన పలువురు కేంద్రమంత్రులు, పార్లమెంటు సభ్యులు, పార్టీ ప్రముఖులు సుదీర్ఘించి శ్రీమతిగాంధి మాట్లాడుతూ, దేశాన్ని పటిష్టం చేసి, సమైక్యం చేయడం, జాతి బలహీనతలను నిర్మూలించడం కాంగ్రెస్‌వారు అందరి కర్తవ్యమని అన్నారు.

"సోషలిజం, మత ప్రసక్తి లేని లౌకిక విధానం, నిబంధ విధానం దేశ మనుగడ విధానా లయ్యాయి. ఈ సూత్రాలకు వ్యతిరేకత అంటూ లేదు" అని ఆమె అన్నారు.

"కాంగ్రెస్ వ్యవస్థ ప్రాతినిధికను విస్తృతం చేసి పటిష్టం చేయడం జరిగింది. అయినా కాంగ్రెస్ కార్యకర్తలు అరుణాచల ప్రదేశ్, అండమాన్, నికోబార్ దీవులవంటి దూర ప్రాంతాలకు ఇంకా చేరుకోలేదు. కొన్ని సందర్భాలలో మంత్రులు అక్కడకు వెళ్లినా, అది చాలదు. ఈ ప్రాంతాలతో మనం సంబంధాలు ఏర్పరచుకోవాలి" అని శ్రీమతి గాంధి పేర్కొన్నారు.

1950 ప్రాంతాలలో తన తండ్రి జవహర్‌లాల్‌నెహ్రూ ఒక ప్రసంగంలో జాతి కార్యక్రమం అంతులేనిదని చెప్పిన విషయాన్ని గురించి, అప్పట్లో దేశం ఎదుర్కొంటున్న పెక్కు సమస్యలను గురించి చెప్పిన మాటలను శ్రీమతిగాంధి ప్రస్తావించారు.

అప్పటికీ, ఇప్పటికీ అవే సమస్యలు,ఏదో ఒక రూపంలో రగ ఎత్తుతున్నవని, అందుచేత, ఈ సమస్యలను ఎదుర్కొనే విషయములో ఆవలంబించే మనుషుల మాత్రాలలో మార్పు లేదని, దాని మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఈ సూత్రాలను అమలు జరిపే పద్ధతులలో మార్పు చేయవలసి వచ్చిందని ప్రధాని అన్నారు.

"ఒక పని ఎందుకు జరగలేదో కారణాలు తెలుసుకోవడంలో తనకు ఆసక్తి లేదని, అపని జరగడమే తనకు కావలసినదని పండిట్‌జీ, తరచు అంటూవుండేవారు. ఇది అందరి నైఖరి అయివుండాలి. మీ అంతట మీరు ఒక పని పూర్తి చేయలేక పోవచ్చు. కాని అపనిలో గట్టి చర్యలు తీసుకుంటే చివరకు లక్ష్యసిద్ధికి తోడ్పాటు లభించ గలదు" అని ఆమె అన్నారు.

'జవహర్‌భవన్' కేవలం ఒక భవనంగా మాత్రమే కాక, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను రూపొందించే కార్యాలయంగా ప్రసిద్ధి చెందగలదన్న ఆశాభావాన్ని ప్రధాని వ్యక్తం చేశారు. "ప్రజలు ఇది తమ స్వంత భవనం అనుకొనేట్టు వుండాలి. దీని అర్థం ఎవరైనా ఇక్కడకు వచ్చి వుండ వచ్చని కాదు" అని (హర్షధ్వానాల మధ్య) ప్రధాని అన్నారు.

తాను కాంగ్రెస్ అధ్యక్ష పదవిలోవున్నప్పుడు స్వచ్ఛందంగా పని చేయడానికి ప్రతి శనివారం 50 మందికి పైగా పార్లమెంటు సభ్యులు ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యాలయానికి వస్తూ వుండేవారని, వారు అలా చేయడానికి ప్రోత్సాహం ఏమీ వుండేది కాదని, వాస్తవానికి వారు పరందాలో కూర్చోవలసి వచ్చేదని, దీనివల్ల సామాన్య ప్రజలు కూడా అక్కడకు వచ్చి పార్లమెంటు సభ్యులతో సమస్యలను గురించి చర్చించడానికి వీలయ్యేదని ఆమె అన్నారు.

తాను పార్టీ అధ్యక్ష పదవి నుంచి వైదొలగాక, కార్యాలయం ప్రశాంతంగా వుంటుందని పార్టీ కార్యకర్తలు ఒకరన్నారని శ్రీమతి గాంధి అంటూ, ఈ కార్యాలయంలో ఎప్పుడూ పని సాగాలని తాను భావించేదానినని అన్నారు.

కాంగ్రెస్‌వాదు లందరూ, ముఖ్యంగా ఎం. పి. లు, ఎం. ఎల్. ఏ. లు, అధ్యయనానికి , బోధనకు కూడా ఈ సూతన కార్యాలయభవనానికి వస్తూ పోతూ వుండగలరన్న ఆశాభావాన్ని శ్రీమతి గాంధి వ్యక్తం చేశారు.

అంతరంగికంగాను, బయట నుంచి ఏర్పడే ఇబ్బందులను ఎదుర్కొనడానికి ప్రజలు సంఘటితంగా వుండాలని ప్రధాని కోరారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా మాట్లాడుతూ తమ పార్టీకి విధ రకు ఒక స్వంత భవనం ఏర్పడుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. 1969 లో పార్టీలో చీలిక తర్వాత కాంగ్రెస్‌కు స్వంత భవనం లేదని, అద్దె భవనంలోనే పార్టీ ప్రధాన కార్యాలయం వుంటూ వచ్చిందని ఆయన అన్నారు.

నవభారత నిర్మాత జవహర్‌లాల్‌నెహ్రూ పేరును ఈ భవనానికి పెట్టాలని తాను నిర్ణయించినటు హర్షధ్వానాల మధ్య ఆయన ప్రకటిస్తూ, మనం దీనిని సార్థకం చేసుకోవాలని అన్నారు.

కొన్ని ముఖ్యమైన మార్కెట్లలో ధరవరలు

హైదరాబాదు, ఫిబ్రవరి 1: జనవరి 30 తో అంతమైన వారంలో ఆయా పనిచేసే కేంద్రాలలో వివిధ సరుకుల ధరలు ఈవిధంగా ఉన్నాయి: ధాన్యం, బియ్యం: వరంగల్‌లో కిలిడి క్వింటాల్ ధర రు. 100 నుంచి 99 కి, అక్కుళ్ళ ధర రు. 90 నుంచి రు. 88 కి, బసంగి ధర రు. 89 నుంచి రు. 88.50 కి తగ్గాయి. నిజామాబాదులో ముచ్చులు ధాన్యం ధర రు.93.70 నుంచి రు. 92.30 కి దిగింది. పాంస రు. 81.60, చినన్ ధాన్యం రు. 86 గా ఉన్నాయి. బాదేపల్లిలో పంబర్ ధాన్యం రు. 92.25 నుంచి రు. 92 కు తగ్గింది. బుడమ ధాన్యం ధర రు. 75 గా ఉంది.

హైదరాబాదులో కిలిడి బియ్యం ధర క్వింటాలు మొదటి రకం రు. 240 నుంచి 235 కు, రెండవ రకం రు. 235 నుంచి రు. 230 కి, సుసూరి ఒకటవ రకం రు. 230 నుంచి రు. 225 కు తగ్గినాయి. రెండవరకం రు. 225 నుంచి రు. 220 కి దిగజారాయి. అక్కుళ్ళబియ్యం ధర రు. 180 నుంచి రు. 182 కు పెరిగింది.

జొన్న: హైదరాబాదులో తెల్ల జొన్నలు క్వింటాలు ధర రు. 163 నుంచి 170 కి పెరిగింది. వరంగల్‌లో పిటి ధర రు.87.50 నుంచి రు. 105 కు పెరిగింది. నిజామాబాదులో ఈ ధర రు. 174—50 నుంచి రు. 168 కి తగ్గింది. హైదరాబాదులో పచ్చజొన్నల ధర రు. 130 నుంచి రు. 145 కు పెరిగింది. వరంగల్‌లో ఇది రు. 93 నుంచి రు. 92 కు తగ్గింది.

సజ్జలు: హైదరాబాదులో సజ్జలు క్వింటాలు రు. 95 వద్ద నిలిచి ఉంది. వరంగల్లులో దీని ధర రు. 74 గా ఉంది.

గోధుమ: హైదరాబాదులో బన్సీ గోధుమ రు. 205 నుంచి 208 కి పెరిగింది. పర్భణి గోధుమ ధర రు. 199 నుంచి 180 కి తగ్గింది.

పండులు: హైదరాబాదులో కందులు రు. 148 నుంచి రు. 140 కి, వరంగల్లులో రు. 151 నుంచి రు. 130 కి, ఖమ్మంలో రు. 136 నుంచి రు. 125 కు ధర తగ్గాయి. అయితే నిజామాబాదులో పిటి ధర రు. 142,10 నుంచి రు. 143.50 కి పెరిగింది.

పెసలు: క్వింటాలు హైదరాబాదులో గత వారంకన్నా రు. 140 నుంచి రు160కి, వరంగల్లులో రు. 128 నుంచి రు. 130కి, ఖమ్మంలో రు. 125 నుంచి రు. 131 కి ధర పెరిగింది. నిజామాబాదులో రు. 140.50 నుంచి రు. 131 కి తగ్గింది.

మినుములు: హైదరాబాదులో మినుములు క్వింటాలు ధర రు. 162 నుంచి రు. 156 కు పడిపోయింది.

శనగలు: హైదరాబాదులో సెగల ధర క్వింటాలు రు. 214 నుంచి రు. 212 కు, నిజామాబాదులో రు. 198 నుంచి రు. 196.05 కు తగ్గింది. వాటే వరంగల్లులో పీటి ధర రు. 212 నుంచి రు. 215 కు పెరిగింది.

వేరుశనగ కాయలు: హైదరాబాదులో వేరు శనగలు క్వింటాలు రు. 160 నుంచి రు. 140 కి, వరంగల్లులో రు. 173 నుంచి రు. 150 కి, ఖమ్మంలో రు. 155 నుంచి రు. 141.95 కు ధర తగ్గాయి. బడేపల్లిలో రు. 158.50 నుంచి రు. 130 కి పడిపోయింది.

ఆముదాలు: హైదరాబాదులో పీటి ధర రు. 161 నుంచి రు. 150 కి, బడేపల్లిలో రు. 157.50 నుంచి 152.25కు తగ్గింది. వరంగల్లులో రు. 155 వద్ద స్థిరంగా ఉంది.

నువ్వులు: హైదరాబాదులో నువ్వులు క్వింటాలు ధర రు.415 నుంచి రు.400కు తగ్గింది. వరంగలులో రు. 330 దగ్గర నిలిచి ఉంది.

మిర్చి: హైదరాబాదులో మిర్చి క్వింటాలు ధర రు. 920 నుంచి 800 కు, వరంగల్లులో రు. 800 నుంచి రు. 650 కి, నిజామాబాదులో రు. 1101 నుంచి, రు. 905.25 కు, ఖమ్మంలో రు. 670 నుంచి రు. 620 కి తగ్గింది.

పసుపుకొమ్ములు: హైదరాబాదులో పసుపు కొమ్ముల ధర బాగా తగ్గి క్వింటాలు రు. 230 నుంచి రు. 215 చేరుకున్నది. నిజామాబాదులో ఇది రు. 180 నుంచి రు. 198 కి పెరిగింది.

ఉల్లి గడ్డలు: హైదరాబాదులో ఎర్ర ఉల్లి గడ్డలు క్వింటాలు ధర రు. 78 నుంచి రు. 66 కు పడిపోయింది. అయితే వరంగల్‌లో రు. 50 నుంచి రు. 52 కు, నిజామాబాదులో రు. 35 నుంచి రు. 58 కి పెరిగింది.

దనియాలు: హైదరాబాదులో దనియాల ధర రు. 405 నుంచి రు. 390 కి పడిపోయింది. అయితే వరంగల్లులో పీటి ధర రు. 335 నుంచి రు. 340 కి పెరిగింది.

చింతపండు: హైదరాబాదులో చింతపండు ధర క్వింటాలు రు. 190 నుంచి రు. 198 కి పెరిగింది.

బెల్లం: హైదరాబాదులో తాడేపల్లి గూడెం రకం ధర క్వింటాల్ రు. 180 దగ్గరనిలవి ఉంది. పెడక్ రకం రు. 144 నుంచి రు. 142 కు, నిజామాబాదు రకం రు. 133 నుంచి రు. 130 కి తగ్గింది. అయితే నిజామాబాదులో ఈ మూడు రకాల ధర వరుసగా రు. 118.50 నుంచి రు. 123.25 కు, రు. 112.25 నుంచి రు. 114.50 కి, రు. 105.50 నుంచి రు. 112.25 కు పెరిగింది.

తమలపాకులు: హైదరాబాదులో ఉత్తర పాడు రకం తమలపాకుల ధర రు. 23 నుంచి రు. 8 కి, చెన్నూరు రకం ధర రు 28 నుంచి రు. 10 కి తగ్గాయి. (మొదటి రకం 200 ఆకులు, రెండవ రకం 3000 ఆకులు.)

పండ్లు: హైదరాబాదు జాంబాగ్‌లో పచ్చ అరటి పండ్ల గెల రు. 12 నుంచి 14 కు పెరిగింది. ముసంబి, 100 కి రు. 25 నుంచి రు. 18 కి సంత్రా ధర రు. 22 నుంచి రు. 14 కు పడిపోయింది. రాయల్ సీమ్లా అవుల్‌పండ్ల ధర వంద ఒకటికి రు. 70 దగ్గర, అనప్—ఎ—షాహీ రకం ద్రాక్షపండ్లు 10 కిలోల ధర రు.40 దగ్గర నిలకడగా ఉంది.

నూనెలు: హైదరాబాదులో వేరుశనగ నూనె ధర క్వింటాలు ఒకటికి రు. 490 నుంచి రు. 480 కి, ఆముదం ధర రు.367.50 నుంచి రు. 345 కు, నువ్వుల నూనె ధర రు. 760 నుంచి రు. 720 కి పడిపోయాయి.

స్వాతంత్ర్యయోధులకు ముఖ్యమంత్రి హామీ

హైదరాబాద్, ఫిబ్రవరి 1 : స్వాతంత్ర్య యోధుల న్యాయమైన కోర్కె లన్నిటినీ తమ ప్రభుత్వం సానుభూతితో పరిశీలించ గలదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు తమను కలిసిన హైదరాబాద్ స్వాతంత్ర్య యోధుల సదస్సు అధ్యక్షుడు శ్రీ వి.హెచ్. దేశాయ్‌కి హామీయిచ్చారు.

అఖిల భారత స్వాతంత్ర్య యోధుల సమితి తరఫున శ్రీ దేశాయ్, శ్రీ శీలభద్ర యాజీ ముఖ్యమంత్రిని ఫిబ్రవరిలో జరిగే రేవ స్వాతంత్ర్య యోధుల సమావేశంలో పాల్గొన వలసిందిగా ఆహ్వానించారు.

లారీ-బండి ఢీ కొనగా ఇద్దరు మరణం

హైదరాబాదు, ఫిబ్రవరి 1 : కడప జిల్లా నందలూరు నైపునుంచి వస్తున్న ఒక లారీ ఇసుకపల్లి మలుపు రోడ్డువద్ద ఎదురుగా వస్తున్న ఒక ఎడ్లబండిని ఢీ కొనగా బండిలో వున్న ఇద్దరు మరణించారు. మరొకరు గాయపడ్డారు. ఒక ఎద్దుకూడా చనిపోయింది. ఈ సంఘటన 27 రాత్రి జరిగింది.

సిల్కు ఎగుమతుల ద్వారా రు.15 కోట్లు ఆర్జన

బొంబాయి, ఫిబ్రవరి 1: సిల్కు ఎగుమతుల ద్వారా భారత్ 1975 లో రు 15.159 కోట్లు ఆర్జించిందని సెంట్రల్ సిల్కు బోర్డు వెల్లడించింది.

ప్రకటన

పెద్దపల్లి (కరీంనగర్ జిల్లా) లో ఆంధ్రపత్రిక, ఆంధ్ర సచిత్ర వార పత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు శ్రీ జి. వెంకటాచారి స్థానే శ్రీ మహమ్మద్ పహీముద్దీన్ 1—2—'76 నుండి మా న్యూస్ ఏజెంటుగా నియమించబడినారు.

గోదావరి ఖని (కరీంనగర్ జిల్లా)లో ఆంధ్రపత్రిక, ఆంధ్ర సచిత్ర వార పత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు శ్రీ ఎమ్. ఎ రహీమ్ స్థానే శ్రీ జి. శివయ్య 1—2—'76 నుండి మా న్యూస్ ఏజంటుగా నియమించబడినారు.

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

నటులు కావలెను

కొత్త నటీనటులతో చిత్రంనిర్మిస్తూ ఫస్ట్‌షెడ్యూలు షూటింగు ముగించిఫిబ్రవరి 17 నుండి జగ్గయ్యపేట ప్రాంతంలో సెకండ్ షెడ్యూలు షూటింగ్‌జరుపనిద్దంగా వున్న ఒక తెలుగుసాంఘిక చిత్రంలో కొన్ని ముఖ్యపాత్రలకు క్రొత్త నటీనటులుకావలెను. నటించగోరవారు తమఅర్హతలుతెలుపుతూ 1 ఫొటో ఫిబ్రవరి 7 వ తేదీ లోపు పంపుకోవచ్చును. నటీనటుల ఎన్నిక జగ్గయ్యపేటలోనే జరుగగలదు.
వివరములకు దాక్సు నెం. 580, కేరాఫ్ ఆంధ్రపత్రిక, విజయవాడఫోన్.

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

రీజనల్ ఆఫీసు :
హైదరాబాద్- 500004

నోటీసు

No. E16(I)-76. STG.
Dt. 24—1—1976.

ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలోని వివిధ డిపోలకు కొయ్య క్రేట్లును సరఫరా చేయుటకు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తరఫున, సీనియర్ రీజనల్ మేనేజర్, హైదరాబాద్‌వారు సీలు వేసిన కొటేషనులు కోరుతున్నారు.

2. సీలువేసిన కవర్లలో కొటేషనులు రీజనల్ మేనేజరు,ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా,హైదరాబాద్‌వారికి10.2.1976 తేది సా. 3 గంటలలోగా అందునట్లు దాఖలు చేయవలెను.సీల్డ్ కొటేషనులు అదే రోజు సా. 3.30 గంటలకు రీజనల్ ఆఫీసులో తెరచెదరు. ప్రతి కొటేషనుతో బాటు రు. 5000 (అయిదు వేల రూపాయలు మాత్రం) ఏదేని షెడ్యూల్డు బ్యాంకు/జాతీయ బ్యాంకులపై సీనియర్ రీజనల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వారి పేరు డ్రా చేసిన డిమాండ్ డ్రాఫ్టును జతపరచి పంపవలెను. ధరపత్రం రాళ్ళమీద / చెక్క రూపంలో అంగీకరింపబడదు. ధరపత్రం చెల్లించని టెండర్లు మరియు నిబంధనలతో కూడిన టెండర్లు నిరాకరింపబడును. విజయము పొందిన కొటేషనుకు,కొటేషను ఆమోదించిన ఒక వారంలోఅలోగా రు. 10,000 (పది వేల రూపాయలు మాత్రం) సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించవలెను.

3. సరఫరా చేయవలసిన కొయ్యక్రేట్ల సైజులు, స్పెసిఫికేషన్‌లు క్రిందవ్యవఱచినది.

i. ప్రతి క్రేటు 5' × 3' సైజులో ఉండి గమారి, జరుల్, కంజు, కాకలి లేక మామిడి చెక్కలో తయారుచేసి ఉండవలెను.

ii. కొయ్య క్రేట్లు సరఫరా చేయువారు కలప విషయంలో రాష్ట్ర / కేంద్ర ప్రభుత్వములు నుండి ఉపయోగించిన కలప విషయమైన, సర్టిఫికేటును దాఖలు చేయవలయును.

iii. The Lower members [4" X 2", will be 5 in number and each will be 3'long spaced 14½" centre to centre. The top members will also be 5 and each will be 5' long and 2½" X 2" in section, spaced 8½" centre to centre. The higher dimension of the section of each member will be vertical.

iv. నిడివులలో జాయింట్లు ఉండకూడదు.

v. ఒకదాని వొకటి దక్కగా మేకులతో బిగించి, ఫ్రేము గట్టిగాను, కదలకుండా ఉండేటట్లు తగినన్ని మేకులతో బిగించవలెను. ప్రతి జాయింటులో కనీసం రెండు వేళలనాన, ఇతరజాయింట్లవద్ద ఒక్కొక్కటి వంతున మేకులు ఉండవలెను.

vi. కొయ్యను వంచి క్రిందికిగాని, పైకిగాని వేళకూడదు. ఆ విధంగా ఉన్నచో బస్తాలు దెబ్బతినగలవు. వేళకూడదు భాగమును ఎగువన ఉండి చివరి భాగము క్రిందికి వంచి ఉండవలయును.

vii. క్రేటు బంధించకుండాగాని, స్థిరత్వమునకు భంగము కలిగించేవిధంగా వేయక్కూడదు గాని పగుళ్ళు ఉండరాదు.

viii. నిర్మాణము స్థిరత్వాన్ని తగ్గించే విధంగా కొయ్యలో ఎటువంటి వరుసలు ముడులు ఉండరాదు.

ix. చెదలు తినివేసిన కర్ర వుపయోగించరాదు.

x. పైన, క్రింది భాగములలో ఒకే లెవల్‌లో ఉండవలయును.

xi. క్రేట్లకు వెలుపట్టకుండా 'పారిగ్లు'తో వ

డా॥ పి. వి. కె. రావ్, B.A. (సెక్స్ స్పెషలిస్ట్)

వైద్య విద్వాన్ (ఎపి) వైద్యాచార్య

పాస్తి ప్రయోగం, అంగము పున్నదగుట, నరముల బలహీనత, వృషణశక్తిమాంద్యం, అకస్మాత్తుగా వీర్యస్ఖలనము, మూత్ర వ్యాధులకు, మొదలగు వ్యాధులకు ఆయుర్వేద చికిత్స, పోస్టు ద్వారా కూడా చికిత్స గలదు.

రావూస్ క్లినిక్ బ్రాడీపేట్ బంగళా రోడ్, తెనాలి. పిన్: 700

వేళలు: ప్రతి రోజు ఉ. 8 గం. నుండి రాత్రి 9 గం. వరకు

అతి త్వరలో విడుదల!



కేంద్ర వాణిజ్యశాఖ ఉపమంత్రి శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ హైదరాబాద్‌లో చేనేత భవన్‌కు శంకుస్థాపన చేశారు. చిత్రంలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు మంత్రులు శ్రీ పి. రంగారెడ్డి, శ్రీ కె. వి. కేశవులు వున్నారు.

అమెరికన్ కాంగ్రెస్‌పై ఫోర్డ్ విమర్శలు

అంగోలాలో 2 వేల మంది ద. ఆఫ్రికా సైనికులు

కేప్‌టౌన్, ఫిబ్రవరి 1: అంగోలాలో తమ సైనికులు 2 వేల మంది వున్నారని దక్షిణాఫ్రికా ప్రధాని వెంట్టమెయిటసిరిగా నిన్న పార్లమెంటులో ప్రకటించారు.

వాషింగ్టన్, జనవరి 31: అంగోలాలో రష్యా, క్యూబాల జోక్యాన్ని అమెరికా అధ్యక్షుడు పోర్డు ఖండించారు. అంగోలాలోపల్గొన్న దేశాలకు అనుకూలంగావున్న సైనిక దళాలకు సహాయం చేయడానికి అవరోధాలు కలిగిస్తున్నందుకు అమెరికన్ కాంగ్రెసును కూడా ఆయన విమర్శించారు.

రష్యా ఆయుధాలవల్ల, క్యూబా సైనిక దళాలవల్ల ఎమ్. ఎల్. ఎ, యూనిటా దళాలు బాగా దెబ్బతింటున్నవని నిన్న రాత్రి ఇక్కడ రేడియో టెలివిజన్ న్యూస్ డైరెక్టర్ సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.

అంగోలాకు సహాయం నిలిపివేయడమనే లీప్రవృత్తిన తప్పిదానికి ఆ తర్వాత విచారించవలసి వస్తుందని పోర్డు అన్నారు.

అమెరికా, రష్యాల మధ్య ఆయుధాలపై చర్చలలో గల అంతరం క్రమంగా తగ్గిపోతున్నదన్నారు.

సి. ఐ. ఎ. ద్వారా అంగోలాకు సైనిక సహాయం చేయడానికి 2.8 కోట్ల డాలర్లు మంజూరు చేయవలసిందిగా తాను చేసిన ప్రతిపాదనను అధ్యక్షుడు సమర్థించుకున్నారు.

అంగోలాకుసహాయాన్నిఅమెరికన్ కాంగ్రెసు నిరాకరించి నందువల్ల మిత్రదేశాలకు కూడా ఇలాగే జరుగుతుందని భావించరాదని అన్నారు.

అంగోలాలో రష్యా పాత్ర ఫలితంగా రష్యాతో అమెరికా చేసే వాణిజ్యంలో నిబంధనలను సడలించే ఆలోచన ప్రస్తుతానికి లేదని విదేశాంగమంత్రి కిసింజర్ చెప్పారు.

అప్రెంటిస్‌ల స్టైపండ్ పెంపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: అన్ని తరగతుల అప్రెంటిస్‌లకూ ప్రభుత్వం స్టైపండ్‌ను పెంచినట్లు కేంద్ర కార్మికశాఖామంత్రి శ్రీ కె.వి.రఘునాథరెడ్డి నిన్నరమ మంత్రిత్వశాఖకు సంబంధించిన పార్లమెంటు సంప్రదింపుల సంఘం సమావేశంలో మాట్లాడుతూ ప్రకటించారు. ఈ కొత్త రేటు 1976 జనవరి 23 నుంచి అమలులోకి వస్తాయని ఆయన చెప్పారు. ఈ సవరణవల్ల 1 లక్ష 20 వేల మందికి వేలు చేకూరగలదని ఆయన అన్నారు.

ఇప్పుడు అప్రెంటిస్‌లకు మొదటి సంవత్సరంలో నెలకు రూ. 130, రెండవ సంవత్సరంలో రూ. 140, 3వ సంవత్సరంలో రూ. 150, 4వ సంవత్సరంలో రూ 200 లభించగలదు. అలాగే ఇంజనీరింగ్ పట్టభద్రతలకు కూడా నెలకు రూ 280, డిగ్రీ కళాశాల రవుండ్ విస్ కోర్సు విద్యార్థులకు రూ 180. డిప్లొమా గల వారికి రూ 180, డిప్లొమా కళాశాల రవుండ్ విస్ కోర్సు డిప్లొమా తీసుకున్న విద్యార్థులకు రూ 150 స్టైపండుగా లభించగలదు.

పట్టు పరిశ్రమాభివృద్ధి పథకాలకు కేంద్రం సహాయం

హైదరాబాదు, ఫిబ్రవరి 1: పట్టు పరిశ్రమాభివృద్ధికి చేపట్టే పథకాలన్నిటికీ కేంద్రప్రభుత్వ సహాయం, ప్రోత్సాహం లభించగలవని కేంద్ర పరిశ్రమలు పౌర సరఫరాల శాఖ సహాయమంత్రి శ్రీ ఏ. పి. శర్మ నేడిక్కడ హామీ ఇచ్చారు. దేశంలో పట్టు పరిశ్రమాభివృద్ధికి సహాయాన్ని అందించడానికిగాను ఖాదీ, గ్రామీణ పరిశ్రమల సంఘం కూడా ముందుకు రాగలదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

నిన్న ఇక్కడ పట్టు పరిశ్రమకు, పట్టు నేత సహకార సంఘాల సభను ప్రారంభిస్తూ, పట్టు పరిశ్రమను కొన్ని ప్రాంతాలలో నిర్దిష్ట ఉత్పాదక పథకాలు మాత్రమే పెంపొందించడం సాధ్యమని అభిప్రాయం సరైనది కాదని ఆంధ్రప్రదేశ్ నిరూపించి నందున ఆయన హర్షాన్ని వ్యక్తం చేశారు.

కర్ణాటకలోనూ ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు, అనంతపురం జిల్లాలలో ఆదివిలో పట్టు పరిశ్రమకు ప్రసిద్ధి చెందినదే. అయితే ఈమధ్య విజయవాడలో పట్టు ఉత్పత్తికి జరిగిన ప్రయోగాలు జయప్రదమై ఇప్పుడు వంద ఎకరాలలో ఎక్కడ పట్టు ఉత్పత్తి జరుగుతోంది.

5 వ ప్రణాళిక కేంద్ర పట్టు మండలి పెట్టుకున్న 500 టన్నుల ఉత్పత్తి లక్ష్యం నెరవేరినట్టికి జపాన్ ఉత్పత్తితో ఇది సమం కూడా వుండదని శ్రీ శర్మ అన్నారు.

ఈ సమావేశానికి పంచాయతీ రాజ్ మంత్రి శ్రీ అంకిరావు లక్ష్మీదాస్ అధ్యక్షత వహించారు.

చేనేత మంత్రి శ్రీ కె. వి. కేశవులు స్వాగతం చెప్పారు.

చేనేత వస్త్రాల అమ్మకంపై రిబేటు గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: చేనేత వస్త్రాల అమ్మకంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక రిబేటు ఇచ్చే సదుపాయ [illegible] ఫిబ్రవరి నెలాఖరు దాకా పొడిగించింది. [illegible] ప్రభుత్వ [illegible] ఇచ్చిన [illegible] ఫిబ్రవరి 1 [illegible] రద్దు చేయడం జరుగుతుంది. [illegible]

గిర్ వన్యమృగ కేంద్రానికి ట్రాఫీ బహూకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: గిర్ అడవులలోని వన్యమృగ సంరక్షణకేంద్రానికి 1975వ సంవత్సరం భారతీయ వన్యమృగ సంరక్షణ మండలి నెలకొల్పిన "వ్యాఘ్ర సంతతి సంరక్షణ" ప్రాజెక్టు అధ్యక్షుని ట్రాఫీ లభించింది. ఈ ప్రాజెక్టు అధ్యక్షుడు డా. కరన్‌సింగ్ నిన్న ఈ మండలి 12 సమావేశంలో అందచేశారు.

ఇలా ట్రాఫీ బహూకరించడం ఇదే మొదటిది. భారతీయ వన్యమృగ సంతతి సంరక్షణ మండలి సమావేశాలు ఇకముందు జరిగినప్పుడల్లా ఏటా వీటిని బహూకరించడం జరుగుతుంది.

నిబంధ దేశాలకు కిసింజర్ హెచ్చరిక

వాషింగ్టన్, ఫిబ్రవరి 1: సమైక్యరాజ్యసమితిలోనూ ఇతర అంతర్జాతీయ వేదికలలోనూ అమెరికాతో సహకరిస్తేనే నిబంధ దేశాలకు వ్యాపారంలో ప్రత్యేక వసతులు కల్పించడం సాధ్యకాదని అమెరికా విదేశాంగ మంత్రి డా. హెన్రీ కిసింజర్ హెచ్చరించారు.

కొన్ని నిబంధ దేశాల ప్రతినిధులు అవసరమున్నప్పుడు రాజకీయ దోరణిలో, వారంతా మూకుమ్మడిగా వోటు చేయడంవల్ల ఐక్యరాజ్యసమితిలో పరిశ్రమకంగా అభివృద్ధి చెందిన దేశాలకు, పర్యవసాన దేశాలకు మధ్య విర్మాణాత్మకమైన చర్చలు జరపడం దాదాపు అసాధ్యం అవుతోందని డా. కిసింజర్ నిన్న సెనెట్ ఆర్థిక వ్యవహారాల సంఘంలో పేర్కొన్నారు.

అంతర్జాతీయ వేదికలలో అమెరికా ముఖ్యమైనదిగా భావించే కొన్ని సమస్యలపై పర్యవసాన దేశాలు చేసే ప్రతిపాదనను వోట్లనుబట్టే అమెరికాతో సంబంధాలకు ఆదేశాలు నిపాటి విలువనిస్తున్నాయి అనే విధానాన్ని నిర్ణయించుకుంటామని ఈ దేశాలకు స్పష్టం చేయవలసిందిగా రాయబారి కార్యాలయాలకు ఆదేశాలు జారీచేసినట్లు డా. కిసింజర్ చెప్పారు.

ఉత్తమ వజ్రాలు
రూ. 23,000/- నుండి
ఎలా తీసుకోవాలో కొన్ని సలహాలు కంపి.
కృష్ణా జిల్లా
త్వరపడండి! కొద్ది సభ్యత్వం మాత్రమే
పుచిత లిటరేచర్, దరకాస్తు ఫారమునకు మీ సమీపంలోని ఏజెంట్లను సంప్రదించండి.
విజయవాడ ఏజెంట్లు: పి. హెచ్. రుతుపాల్, డోర్‌నెం. 43-133-5, పట్టిటల్‌రోడ్, అజిత్‌నగర్-3, కె. వెంకటరావు C/O ఎం. సుబ్బయ్య, మొ. బేగంపేట పూర్ణానందంపేట-3, జి. శ్రీరామమూర్తి, మొగలాజపురంలోని, లబ్బీపేట-10, డి. వి. ఎస్. సత్యానందరావు, గోరీలదొడ్డిసందు, దుర్గాఅగ్రహారం-2, కె. కె. ఎస్. ఆర్. ఎల్. నారాయణశర్మ, పురుషోత్తమవారివీధి, సత్యనారాయణపురం-3, పి. సత్యనారాయణ C/O కె. సీతారామయ్య, ఎస్. కె. వి. వి. హెచ్. స్కూలు టీచరు, గాంధీనగర్-3 ఆర్. ఎస్. ఎల్. ఎస్. ఆచార్యులు, సత్యనారాయణపురం-11, ఎ. మొహిదీన్ C/O ఎ. వి. భాస్కరరావు, మార్వాడీగుడి-2, ఎస్. రామారావు, రమణగార్డెన్స్, పటమటపాలెం, బందర్‌రోడ్-2, కె. సీతాదేవి C/O కె. ఆనందశాస్త్రి, ఎస్. కె. వి. వి. హెచ్. హెచ్. స్కూలు, గాంధీనగరం-3, సి. హెచ్. ఫణి. ఆర్. సాయిబాబా, కొమ్మువారివీధి, సత్యనారాయణపురం-11, ఎస్. జి. అహమద్ C/O సాయిడ్డిన్, బదుసుద్ది బిల్డింగ్, మహాతిపురం-1, బి. సీతామహాలక్ష్మి C/O సెంట్రల్ టెలిగ్రాఫ్ ఆఫీసు-1, సేక్ఖ్ బాబా ఇన్సూరెన్స్ పేట, లబ్బీపేట-10, ఏ. వీరన్న C/O విజయ బిరన్ & హార్డ్‌వేర్ స్టోర్స్ ఏలూరురోడ్, దుర్గాఅగ్రహారం-2, వి. శేషగిరిరావు, 10-16-326, వేదుల్లివారి వీధి 1, కె. నారాయణరావు, కేదారేశ్వరపేట-3, జె. పరమేశ్వరరావు & కో. తారాపేట, నెహ్రూరోడ్-1, టి. వెంకటేశ్వర్లు, ఎం. ఎస్. సి. S/O శ్రీరామమూర్తి, వేదవారివీధి, నందనవు ఆంజనేయులు యిల్లు, సత్యనారాయణపురం-11, కె. కృష్ణ, దుర్గా అగ్రహారం, ఏలూరురోడ్-2, ఎం. సోమసుందరమణి W/O శ్రీరామకృష్ణ, ఎస్. టి. ఎస్. సి, హెచ్. టి. ఎస్ సి ఆఫీసు-9, కె. జి. జి. ధన్వంతరిరావు సీ. క్లర్క్, స్టాటిస్టికల్ డి. ఎం. ఇ. ఆఫీసు, ఎస్. సి. రైల్వే.
బ్రాంచి ఆఫీసు: గుజరాత్ సేవింగ్స్, కోటవారి బిల్డింగ్స్, బీసెంట్‌రోడ్, గాంధీనగర్ విజయవాడ-3.
హెడ్ ఆఫీసు: బొంబాయి - 400002 ఫోన్ 31060.

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, సాగర్ డివిజన్, సాగర్

సంగ్రహ వేలము ప్రకటన 19-1-1976

No. SASCR4/75-76: ఈ క్రింద తెలియపరచిన ప్రభుత్వ కలప డిపోలలోనూ, వెలంకో డిపోలలోనూ ఉన్నటువంటి కలపను ప్రతి డిపోకు ఎదురుగా తెలియపరచిన తేదీలలో బహిరంగవేలములో డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, సాగర్ డివిజన్ వారిచేగాని లేక వారు నియమించిన మరియొక అధికారిగాని, 19-1-1976 తేదీలో గల పూర్తి వివరములు గల నోటిఫికేషన్‌లోని నిబంధనలకు లోబడి బహిరంగంవెదరని ఇందుమూలముగా ప్రజలకు తెలియపరచడమయినది.

1. స్థలం లోగా ఉదయం 9 గంటలకు అమ్మకములు ప్రారంభమగును.
2. ప్రతి పాటదారుడు వేలంలో పాల్గొనుటకుముందు అమ్మకం నిర్వహణాధికారివద్ద నిర్ణీత ధరావతుమొత్తమును చెల్లించవలెను.
3. సాధారణమైన 4 శాతం అమ్మకం పన్నుతోబాటు అటవీ అభివృద్ధి పన్ను 5 శాతం వంతున అమ్మకం విలువపై విధింపబడును.

క్ర.సం.	డిపో పేరు	అమ్మకం తేదీ	కలప సమూహాల పరిమాణం ఘ.మీ. లలో: టేకు	బీటి	పెన్నె	నందీ	షీషమ్ మెంట్‌బీటి	మద్ది	ఇతర రకములు	టోకుస్థంభములో బోలీన్‌సంఖ్య
I.	సాగర్ రేంజి:									
1.	ప్రభుత్వ టింబర్ డిపో, సాగర్.	4.2.76	40	5	10	30	-	-	300	17000
II.	ఆనందపురం రేంజి:									
2.	ప్రభుత్వ టింబర్ డిపో, కువ్వి.	5.2.76	10	100	50	500	10	100	500	700
III.	సాగర్ రేంజి:									
3.	ప్రభుత్వ టింబర్ డిపో, అనవట్టి	6.2.76	150	-	-	-	-	-	50	-
IV.	షికారిపూర్ రేంజి:									
4.	టింబర్ డిపో అండ్ ఆర్ ఎస్ ఒ. కాంపౌండ్.	7.2.76	-	-	-	100	-	-	400	6000

గమనిక: (1) డిపాల్టర్ల కలప తిరిగి వేలం వేయబడును.

(సం) ఎస్. సయ్యద్ అహ్మద్,
డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్, సాగర్.

బినాకా టాప్ టూత్‌పేస్ట్
నోటికంతటికీ రక్షణకోసం

హాయిని గొల్పే ఆ కొత్తదనం...
వాడిచూడటమే మరి దానికి నిదర్శనం.

బినాకా టాప్‌లో తెల్లాతెల్లగా వ్యాప్తి చెందే ప్రత్యేకమైన పదార్థమే అటువంటి హాయిని చేకూర్చి నోటికంతటికీ రక్షణ సమకూరుస్తుంది.

ఎందుకంటే...ఆ పదార్థం నోట్లో నలుమూలలా బాగా వ్యాపించి దంతక్షయాన్ని కలిగించే సూక్ష్మక్రిములను నిర్మూలించి నోట్లో నుండి దుర్వాసనలు రాకుండా కాపాడుతుంది—అపూర్వమైన ఆ లాభాలను మీరు మీపై మరింత నమ్మకాన్ని యిస్తుంది.

ఈ పదార్థం దేని మీద పనిచేస్తుందంటే, పొగాకు బాగా పొడి చేసి నీళ్లలో కలపండి, తర్వాత బినాకా టాప్ టూత్‌పేస్ట్ పొడిగా ఆ నీళ్లలో వేసి బాగా కలుపండి. అది వెంటనే అన్ని వైపులకీ తేలుతూ వ్యాపిస్తుంది. నీళ్లలోని మలినమంతా ఒక పక్కకి నెట్టేసి, నీటిని స్వచ్ఛంగా తేలుతూ ఎలా చేస్తుందో మీకే కనబడుతుంది. మీ నోటిలో కూడ బినాకా టాప్ సరిగా ఇలాగే పనిచేస్తుంది.

ARMS-CBT-20-140 Tel

బిందు పరిశ్రమ అభివృద్ధి సంస్థ విక్రయశాల

కేంద్ర మంత్రి డా. సింగ్‌చే ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 1: ఆంధ్రప్రదేశ్ బిందు పరిశ్రమాభివృద్ధి సంస్థ వనస్థలిపురంలో నెలకొల్పిన చిల్లర విక్రయశాలను కేంద్ర వాణిజ్యశాఖ ఉపమంత్రి విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ నేటి ఉదయం ప్రారంభోత్సవం చేశారు.

విక్రయశాలలో విక్రయానికి పెట్టిన వస్త్రాలను రాష్ట్ర చేనేత మంత్రి శ్రీ కె. వి. కేశవులు కేంద్ర మంత్రికి చూపించారు.

ఆ తరువాత డా. సింగ్. రూ. 31.62 పెట్టి కొన్న పరికరాలను కొని 'బోణీ' చేశారు.

భారత్-ఇరాక్ ఆర్థిక సంబంధాల విస్తరణపై చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: భారత—ఇరాక్ దేశాల మధ్య ఆర్థిక వాణిజ్య సంబంధాలు విస్తరించేందుకుగాను ఉభయదేశాలూ ఫిబ్రవరి 9 వ తేదీనుంచి మంత్రుల స్థాయిలో చర్చలు జరుపనున్నాయి.

ఇందుకుగాను మొదటగా ప్రణాళిక పద్ధతులు ఒకరినొకరు ఇరాక్‌నుంచి సీనియర్ అధికారుల ప్రతినిధివర్గం ఒకటి రేపు ఇక్కడికి రానుంది. ఆ దేశం నిర్వహించే వాణిజ్యమంత్రి శ్రీ పి. కె. ఆర్—లతో ఫిబ్రవరి 8 వ తేదీన చర్చలు జరుపుతారు.

ఇరాక్ ప్రతినిధివర్గంలో ఆదేశం ఇనుము ఉక్కు పరిశ్రమల డైరెక్టర్ జనరల్ డా. సలీమ్ ఇబ్రాహీమ్, ఇరాక్ వాణిజ్య మండలి డైరెక్టర్ జనరల్ మహమ్మద్ సయ్యద్ అహ్మద్, [illegible] పరిశ్రమల డైరెక్టర్ జనరల్ అబ్దుల్ [illegible] ఇరాక్ [illegible] డైరెక్టర్ జనరల్ [illegible] ఉన్నారు. [illegible]



మెరిసే ఆకుపచ్చని అరిటాకూ
మధ్యగా స్ఫటికం లాగా బంగారుతీగల వరి అన్నం
నల్లగా నవనవలాడే గుత్తి వంకాయ కూర
చూస్తే తినేసే పచ్చని నల్లని గోంగూర పచ్చడీ
ఎర్రగా వర్రగా ఊరిట పాకుతూన్న అవకాయా
పసుపు పచ్చని పూలకుప్పలాంటి పులిహోరా
మధ్యలో పచ్చని కర్వే పాకూ, ఎర్ర మిరపకాయలూ
కరిగిన బంగారంలాంటి పరమాన్నం
గిన్నెలో వెండి దిమ్మలాంటి పెరుగు
భోజనం ఒక రంగైన రుచి

అంతా రంగుల మయం

నెరోలాక్

రంగు మన జీవితంలో ఒక సమగ్రమైన భాగం—నెరోలాక్

U-GNA-13



నిర్యాణము

పూజ్యులైన మా తండ్రి

శ్రీ ఆరుమిల్లి సత్యనారాయణరావు

గారు 23-1-76 వతేదీన మమ్ముల్ని వీడి నిత్యనివాసం చేరి దివంగతులైనారు. పెద్దఖర్మ 4-2-76 వతేదీ బుధవారం వారి స్వగ్రామం గుల్లంక (రాజోలు తాలూకా) లో జరగ స్వగృహమందు జరుగును.

ఇట్లు

కుమారులు: ఆరుమిల్లి అచ్యుతరామారావు (పర్టిలైజర్స్ & లుండస్ట్రియల్ కార్పొరేషన్, నిడదవోలు) ఆరుమిల్లి వెంకటరావు, డాక్టరు ఆరుమిల్లి ప్రభాకరరావు M.S.

వాకుల్లంక 28.1.76

కుమార్తెలు: శ్రీమతి గుణ్ణం అన్నపూర్ణ, శ్రీమతి మాకిన లీలావతి, అల్లుళ్లు: గుణ్ణం వీరరాజు, డాక్టరు మాకిన వీరభద్రరావు M.S.

అధిక పంట దిగుబడులకోసం
ఫీల్డ్ మార్షల్ ఆయిల్ ఇంజన్లు



ఈ శ్రేణిలో అర్హత పొందిన
మొట్టమొదటిది ఐఎస్:1601 మార్క్
బ్యాట్లిబాయ్ అండ్ కంపెనీ ప్రయివేట్ లిమిటెడ్,
BATLIBOI
పోస్టు బాక్సు 1551. న్యూమోడి బిల్డింగు రాష్ట్రపతి రోడ్,
సికింద్రాబాదు-500003.
10-16-456, బాబూ రాజేంద్ర ప్రసాదు రోడ్, విజయవాడ-520001.
నేడే మీకు దగ్గరలో గల బ్యాట్లిబాయ్ డీలర్‌ను కలుసుకోండి.

జీతాల రోజే
ప్రీమియం చెల్లించే రోజు



MADE/LIC/AS-12

జీతాలు ఇచ్చే రోజు ఒకొక్క చోట ఒకొక్క విధంగా ఉండవచ్చును. కాని ఒక సంగతి మాత్రం మీరు జ్ఞాపకముంచుకోవాలి. మీకు జీతం వచ్చిన రోజునే మీ ఇంటి అద్దెలు, మీ పిల్లల స్కూలు ఫీజులు ముఖ్యమైన బిల్లులు చెల్లించాలి. వాటితోబాటు లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం కూడా.

Grams: Mandya Mill
Krishnarayasagar
Telex: BG – 360
Phone: 34/164
Belagula

ది మాండ్య నేషనల్ పేపర్ మిల్స్ లిమిటెడ్
(హిందుస్థాన్ పేపర్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు అనుబంధ సంస్థ)
(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)
బెలగూల-571606. (కర్నాటక)

టెండరు నోటిఫికేషన్ నం. M. S/P1 : TR-3/75-76

ప్రసిద్ధి చెందిన ట్రాన్స్‌పోర్టు కంట్రాక్టర్ల నుండి నిర్ణీత ఫారములలో సీలువేసిన టెండర్లు 15 ఫిబ్రవరి 1976న లేదా అంతకు ముందు కోరబడుచున్నవి. టెండరులకవర్ల పైన "టెండర్లు/కొటేషనులు" అనిపదినిపేరును స్పష్టంగా వ్రాయవలెను. నిర్ణీత టెండరు ఫారములు కావలసినవారు రు. 20.00 లను ది మాండ్య నేషనల్ పేపర్ మిల్సు లిమిటెడ్, బెంగూలా-571606 పేర్న బ్యాంకు డ్రాఫ్టు ద్వారా గాని లేక పోస్టల్ ద్వారా గాని చెల్లించి మా ప్రతినిధి అయిన శ్రీ పి. పి. పుట్టాదేవప్ప C/o మ్యా ఇండియా హోటల్, గాంధినగర్, విజయవాడ-3 వారినుండి పొందవచ్చును. (ఉపయోగించిన) నిర్ణీత ఫారములో లేని అర్జీలు మరియు సెక్యూరిటీ డిపాజిటు చెల్లించబడినవి మరియు అర్హత నిరాకరించబడును. షెడ్యూలు I కి రు. 10,000, షెడ్యూలు II కు రు. 2,500 వంతున సెక్యూరిటీ డిపాజిటు చెల్లించవలెను.

షెడ్యూలు–I

వాగన్లు (ఆంధ్రప్రదేశ్) నుండి నిడదవోలు యార్డుకు బ్యాగేసి బేల్సు రవాణాచేయుట

కేంద్రం	రవాణాచేయవలసిన పరిమాణము. మె. ట.		
		ఎల్ పి (టక్కులు, పూర్తి లోడ్, కనీసం 7 లేయర్స్	7 టన్నులకు కనీసం 7 లేయర్స్
వాగన్లు	10,000 మె. ట.		

(టక్కులలోనికి మంగర్ మిల్సు నుండి లోడ్ చేయుటకు)

షెడ్యూలు = II

నిడదవోలు యార్డులో అన్‌లోడ్ చేసి, లాన్సు, కట్టుట మరియు వాగన్లలోకి లోడ్ చేయుట.

వాగన్లు	10,000 మె. ట.

(గుడుక్కులలోనికి మంగర్ మిల్సు నుండి లోడ్ చేయుట).

జనరల్ మేనేజర్.

మన రాష్ట్రంలో గ్రంథాలయాల స్థితిగతులు

"క్షోశవన్ ఆచార్యః" అంటారు పెద్దలు. అనేక కోశాలతో అవతరించిన గ్రంథాలయాల ప్రాముఖ్యం యీనాటి అధునాతన వర్తమాన సమాజంలో అనంతం. అక్షరాస్యుడైన ప్రతివాడూ దేవాలయానికైనా వెళ్ళకుండా ఉండగలేడేమో కాని గ్రంథాలయానికి వెళ్ళకుండా జీవితం గడుపలేడు. కాబట్టే "గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు" అన్నాడొక మహామహుడు. ఒకటి బహిరానికి, మరొకటి పారమార్థికానికి ప్రతి వ్యక్తికీ పనికి వస్తుంటాయి.

మనరాష్ట్రంలో ఆంగ్లేయుల పరిపాలనాకాలం మండే మహోద్ధృతంగా సాగిన గ్రంథాలయోద్యమాల ఫలితంగా గ్రంథాలయాలు విరివిగా విస్తరించాయి. కాని వాటి నిర్వహణాభ్యుదయాల విషయంలో సమగ్రాభ్యున్నతి అందుకోలేదేమోనని పిస్తుంది. ఎప్పుడో మన రాష్ట్రంలో నెలకొన్న అతి ప్రాచీన గ్రంథాలయాలు శ్రీ కృష్ణదేవరాయాంధ్రభాషా నిలయం, గౌతమి గ్రంథాలయంవంటివి ఈనాటికీ సమవస్థితంకాక అంతా సమస్యల నెదుర్కోవడమే పై అభిప్రాయం వ్యక్తం చెయ్యడానికి కారణం. పూజ్యులు గాడిచర్ల హరిసర్వోత్తమరావు, అయ్యంకి వెంకట రమణయ్య, కళాప్రపూర్ణ పాటూరి నాగభూషణం వంటి ప్రముఖులు తెలుగు దేశంలో గ్రంథాలయ చైతన్యానికి తమ జీవితాలను ధారపోస్తే ఆ గ్రంథాలయాల నిర్వహణ సక్రమంగా సాగించలేని స్థితిలో మన రాష్ట్రం నేటికీ గోచరించడం శోచనీయం.

"సుచంద్ర"

ప్రధానంగా గ్రంథాలయాల నిర్మాణ నిర్వహణలో యేర్పడే సమస్య నిధుల కొరత. పున్నకప్రమరణ, మ్యాగజైన్లు, న్యూస్‌పేపర్లు వ్యాప్తి లభించడంగా సాగుతున్న యీ రోజులలో ప్రభుత్వంవారు కాని, ఇతర వదాన్యులుగాని ఉదారంగా ఇచ్చే విరాళాలు గ్రంథాలయ నిర్వహణకేమూలా సరిపోవడం లేదు. శిథిలావస్థలోనున్న అనేక ప్రాచీన గ్రంథాలు బైండింగు కూడా చేసుకోలేని దుస్థితిలో నేడు అనేక గ్రంథాలయాలు కనిపిస్తాయి. లభించిన నిధులలో చాలా వరకు సిబ్బంది జీతభత్యాలకు స్వంతభవనాలులేనివోట అద్దె, కరంటు బిల్సులు—ఇత్యాదులకే సరిపోతున్నది. సమర్థులైన వారు గ్రంథాలయోద్యోగులుగా ముందుకు రాలేకున్నారు. కారణం స్పష్టమే. అవి ప్రభుత్వోద్యోగాలుకావు. అలా అని ప్రతిభ ప్రాతిపదికగా గుర్తింపబడే ప్రయివేటు ఉద్యోగాలు గూడకావు. అంచేత నిరుత్సాహంతో పనిచేస్తున్న గ్రంథాలయోద్యోగులు కనీసం "క్యాటలాగు"లనైన క్రమబద్ధంగా సిద్ధం చేయలేని స్థితిలో వున్నారు. అంతేకాక ఇటీవల ప్రభుత్వంవారు గ్రంథాలయాల కిచ్చే 'గ్రాంటు'లను ఉదార చైతన్యితో పెంచడం, గ్రంథాలయోద్యోగులను స్థానిక సంస్థల ఉద్యోగులుగ పరిగణించే ప్రోత్సాహక వర్తమను జరుపుతున్నారు. కాని అది చాలదు. సమాజచైతన్యానికి కీలకప్రాయమైన గ్రంథాలయ వ్యవస్థను జాతీయంచేసి, సుశిక్షితులైన సిబ్బంది నేర్పరచి, వారికాకర్షణీయమైన పని పరిస్థితులను (Service Conditions) కలిగించి ప్రతిగ్రామంలోను, పట్టణంలోను వాని నిర్మాణ నిర్వహణల పూర్తి బాధ్యతను ప్రభుత్వమే వేసుకోవాలి.

అత్యవసర పరిస్థితి ప్రభావం అన్ని రంగాలలోను కన్పిస్తున్నట్లే నేర్పరచి క్రమశిక్షణలో కూడిన పాలనను ప్రసాదించింది. కాని రెండు మూడు నెలలకాలంలో మూడు గ్రంథాలయాల ప్రారంభోత్సవాలు ఎన్ని జరిగాయి. దాదాపు లేవనే చెప్పవచ్చు. మన రాష్ట్ర వైజ్ఞానిక పథాన్ని జ్వాజ్వల్యమానంగా ప్రకాశింప జేసిన ప్రాచీన గ్రంథాలయాలు శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయం, గౌతమి గ్రంథాలయం వంటివి సమస్యల నెదుర్కొనకుండ అదుకోవాలి. అలాగే ప్రభుత్వం వారేర్పరచిన రాష్ట్రంలో ప్రధానమైన గుంటూరు ప్రాంతీయ గ్రంథాలయాన్ని ప్రస్తుత శిథిల భవనం నుండి సత్వరమే తరలించాలి. అందులోని ఒక విభాగాన్ని ఇటీవల అన్యత్రయుపయోగించుకోవడం శోచనీయం. ఆంధ్రోదయ పంరంభంలో అగ్రికాపాలైన గుంటూరు పురపాలక గ్రంథాలయాన్ని సత్వరమే పునరుద్ధరించాలి. రాష్ట్రంలో పేరెన్నికగన్న గ్రంథాలయాల స్థితిగతులే యిలావుంటే తక్కిన వాటిని వివరించాల్సిన పనేలేదు.

గ్రంథాలయాలకనుబంధంగా వుండే పఠన మందిరాలలో పత్రికల స్థితిగతులు యింకా దయనీయంగా వుంటాయి. అత్యంతప్రాచుర్యం, వ్యాప్తిగల కథల పత్రికలు, పిక్చర్లు—ఇత్యాదులు గ్రంథాలయాధికారులయిండ్లలో తిరుగుతూ, జేబ్రాపన్నులో తారచోటుకు చేరుకుంటాయి. మేధావి వర్గంలో మమతలు నిండించే భారతి, కృష్ణాపత్రిక, ప్రవంతి వంటివి నేనే కనిపించవు. కొన్నిటికతి వృష్టి, కొన్నిటికవాపృష్ట అన్నమాట. అలాంటివి కోరేవారు వెళ్ళి 'యాచిస్తే' తాపీగా తీసియివ్వబడతాయి. అవి అమ్మాయైనవి కనుక వాటిని భద్రపరతి పాఠకుని తృప్తి పడాలి. కేవలం ప్రకటనలు వీనా మరేమీ గోచరించని 'పాంప్లెట్ మ్యాగజైన్లు' మాత్రం అప్పుడ్యంగా పఠన మందిరాల్లో పడవేసి వుంటాయి. కాబట్టి పత్రికల సేకరణ, నిర్వహణ విషయాలలో గ్రంథాలయ పాలక వర్గాలలో పిక్షిక్షప్రవృత్తులు పోయి, క్రమశిక్షణ పెంపొందాలి. కనీసం పఠన మందిరాలనైనా రోజంతా పాఠకులకందుబాటులో నుంచాలి.

ఒక దేవాలయ నిర్మాణం, ఒక విద్యాలయ నిర్మాణం సమాజంలో తరతరాలకు ఎంత ఉపయోగపడుతుందో ఒక గ్రంథాలయ నిర్మాణ నిర్వహణ అట్టి దేనన్న భావం సర్వేసర్వత్ర వ్యాపించాలి. అందుకే ఆంగ్లంలో ఒక సూక్తి, "నీకభిరుచి గల గ్రంథాలే నీ జీవితంలో నీకు తోడునీడలు".

అట్టి గ్రంథాలయ స్థితిగతులు, పునరుద్ధరణ కార్యక్రమాలు మనరాష్ట్రంలో జాప్యం లేక జాగ్రతగ కావల్సిన అవసరం నేడెంతో వుందని సహృదయులకు జ్ఞాపకమనవి.

డాక్టరుకబుర్లు

అతిస్థౌల్యం-2

గతవారం అతి స్థౌల్యాన్ని గురించి కొంత వరకు మాత్రమే తెలుపజేశాను. ఏ వయస్సుకి తగ్గ బరు ఎంతో ముందుగానే తెలుసుకోవటం ఆబరువుకి పైగా 10 శాతం బరు ఎక్కువగా ఉంటే వారిని స్థూలకాయులని వ్యవహరిస్తారని గతవారంలోనే తెలియజేశాను. అదే నందర్భంలో అసహజాన్నదంగా తమ బరువు ఎక్కువేమో అని అనుకొనే వారికి కొంత క్రమంతో కూడిన వివరణ సేకరణ (జీవిత బీమా ఏజంట్ల ద్వారా) చేయుండని కోరడం కూడా జరిగింది.

మామూలుగా వయస్సుకి తగ్గ బరువుని నిర్ణయించడం ఎలా?

అతి స్థౌల్యం అనేది తమకి ఉందేమో అని తెలుసుకోవటానికి, మామూలుగా దేశ, కాల, పరిస్థితుల దృష్ట్యా సరాసరి బరువులు, వయస్సుల వారీగా మన దేశంలో నమ్మ తగినట్లుగా లేవు కాబట్టి సుమారుగా తమ వయస్సుకి ఎంత బరువు ఉండాలో తెలుసుకోవటానికి క్రింద తెలియజేసిన పద్ధతిని ఉపయోగించి తెలుసుకోవచ్చును.

నిర్ణీత వయస్సులో ఉండతగిన బరువు: ప్రస్తుత వయస్సు + 3 × 5 — పౌండ్లు. ఉదాహరణకు 25 సం.ల ఒక వ్యక్తి సగటున ఆ వయస్సు వారికి ఎంత బరువు ఉండాలో తెలుసుకోవాలనుకొంటే పైపద్ధతి ప్రకారం: —25 + 3 — 28, 28 × 5 — 140 పౌండ్లు.

లేక 140/2.2 — 63.6 కిలో గ్రాములు.

కొందరు ఇలా వచ్చిన అంకెనే పట్టుకొని "వేళ్లాడుతూ" తమ బరువు చాలా తక్కువగా ఉందనో, లేక హెచ్చుగా ఉందనో మానసిక వ్యథ చెందటం సహజం అయిపోయింది. దాదాపు 5 కి.గ్రా. అటో ఇటో ఉన్న మామూలు బరువుకోసే కిక్కించాలన్నది అందరూ తెలుసుకోవలసిన విషయం. అలాగే పై ఉదాహరణను ఉపయోగించే అతిస్థౌల్యం ఉన్నదో లేదో తెలుసుకోవాలంటే తనకు ఆ వయస్సుకి ఉండతగిన బరువు 140 పౌండ్లు కదా! దీనికి 10 శాతం కలపాలి—140 + 14 — 154 పౌండ్లు లేదా 70 కి.గ్రాం. కి మించిన బరువు ఉంటే అతి స్థౌల్యం ఉన్నదనే చెప్పవచ్చును.

పై వాటిని అతి సులభంగా చెప్పాలంటే ఒక వ్యక్తి బరువు (ఆ వ్యక్తి ప్రస్తుత వయస్సు (సం.లలో) + 3 × 50 + 10 శాతం అనే ఫార్ములాను వాడితే అతి స్థౌల్యం ఉన్నదీ లేనిదీ సులభంగా తెలిసిపోతుంది. కాని, ఈ పద్ధతి దాదాపు "మోటు" పద్ధతి అనే చెప్పాలి. ఉజ్జాయింపుగా, సుమారుగా అని మాత్రమే ఈ పద్ధతిని వాడితే చెప్పగలం.

మాటికి మూడుపిల్లలు లభిస్తున్న, నీవు లైన వయస్సుకి తగ్గ లూకం (బరువు) ఆయా ప్రాంతాలలో ప్రజలలోని వివిధ తెగలకు, శాఖలకు, కుల—మతాలకు సంబంధించినవా రందరి బరువులూ తీసుకొని, వయస్సులవారీగా వాటిని విడదీసి, ఏయస్సుకా వయస్సులవారి మొత్తం బరువునీ, ఆ వయస్సుగలవారి (బరువు తూచినవారి) సంఖ్యతో భాగించగా వచ్చే సరాసరి బరువునే తీసుకోవలసి వస్తుంది.

కాలగతిలో ఒక వ్యక్తి బరువులో రాగల ప్రకృతి సిద్ధమైన మార్పులు

దాదాపు పుట్టినరోజు నుంచి—మొదటి పదిరోజులపాటు తమ బరువు తగ్గి, మరలా 16 – 17 వ రోజుకల్లా పుట్టగానే ఉన్నంత బరువుకి వస్తుంది.

తర్వాత 2 వ సం. ఆఖరువరకూ ఎక్కువగాను, త్వరిత గతిలోను బరువు పెరుగుతుంది. మొదటి సం. ఆఖరున పుట్టిన నప్పటి బరువుకి మూడింతలు బరువు ఉండటం ఇలా త్వరితంగా పెరుగుతుందనే దానికి ఒక నిదర్శనం మాత్రమే! 12 వ సంవత్సరంనుంచి 18 - 20 సంవత్సరాలవరకు క్రమంగా యుక్తవయస్సు రావటం దృష్ట్యా, ఒక వ్యక్తిలో యుక్తవయ ప్రాప్తి ప్రభావంవల్ల బరువు, త్వరగా పెరిగిపోవటం జరుగుతుంది.

అటు తర్వాత 25 ఏ సం. నుంచి 40 వ సం. వరకు కొవ్వుశాతం బరువుమాత్రం హెచ్చుటం జరుగుతుంది. 40 వ సం. నుంచి 50 వ సం. దాకా ఇంతకు ముందుకన్న కొంత ఎక్కువగాను, త్వరగాను హెచ్చుటం రుగుతుంది.

50 వ సం. మొదలుగా, సగటు వ్యక్తులలో బరువు క్రమ క్రమంగాను, అంచెలంచెలుగాను తగ్గుటం చర్మం ముడతలు పడటం జరుగుతుందని అందరికీ తెలిసిన విషయమే కదా!

అతి స్థౌల్యానికి దోహదంచేసే కారణాలు వచ్చేవారం తెలియజేస్తాను.

—డాక్టర్ కె. వెంకటేశ్వరరావు.

సవరణ

ఫిబ్రవరి 1వ తేదీ సంచికలో ప్రచురించబడిన షార్ట్‌హాండ్ ఇంగ్లీషు లోయర్ పరీక్ష ఫలితాలలో హైదరాబాదు నించి 48881 నంబరు అభ్యర్థి ఉత్తీర్ణులైనట్లు పొరపాటున ఆచ్చుపడింది. 48831 బదులు 48881 నంబరు పడినట్లు గమనించ గోరుతాము.

దేశంలో ధరల స్థిరీకరణ: లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: దేశంలో ధరలు పడిపోయి స్థిరంగా నిలవాయని, పారిశ్రామిక రంగంలో క్రమశిక్షణ నెలకొన్నదని, ఈ కారణంగా పారిశ్రామికాభివృద్ధి పుంజుకుంటున్నదని ప్రణాళికాశాఖ సహాయ మంత్రి శ్రీ బి. కె. గుజ్రాల్ తెలియచేశారు.

లోక్‌సభలో నిన్న 20 అంశాల ఆర్థిక కార్యక్రమానికి సంబంధించిన అనధికార తీర్మానంపై జరిగిన చర్చకు సమాధాన మిస్తూ, యీ కార్యక్రమం అమలుకుగల పరిపాలనా సంబంధమైన, న్యాయసంబంధమైన యిబ్బందులను తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోబడుతవని ఆయన హామీ యిచ్చారు. 20 అంశాల ఆర్థిక కార్యక్రమం వలన వివిధ రంగాలలో సాధించిన అభివృద్ధిని వివరించారు.

పొలకంపాడు దేవాలయం నుండి దొంగలించిన విగ్రహాల స్వాధీనం

విజయవాడ, ఫిబ్రవరి 1: తాడేపల్లి సమీపంలోని పొలకంపాడు దేవాలయంనుండి గత అక్టోబరులో దొంగిలించబడిన నాలుగు విగ్రహాలు, యితర అస్తిపాస్తులను ఒక వ్యక్తి నుండి తాడేపల్లి పోలీసులు నిన్న స్వాధీనం చేసుకున్నారు.

అరెస్టు చేయబడిన వ్యక్తిని నిర్బంధంలో వుంచారు.

విశాఖ రేవులో రూట్ రిలే ఇంటర్‌లాకింగ్ ఏర్పాటు

విశాఖపట్నం, ఫిబ్రవరి 1: విశాఖరేవులో ఇనుప ఖనిజం రవాణాకు సంబంధించిన రైల్వే యార్డులో రు 13 లక్షల ఖర్చుతో ఏర్పాటు చేసిన 'రూట్ రిలే ఇంటర్ లాకింగ్ వ్యవస్థ'కు గత సాయంత్రం ఆగ్నేయ రైల్వే జనరల్ మేనేజరు శ్రీ ఎం. మెంజిస్ ప్రారంభోత్సవం జరిపారు.

అధునాతనమైన, విద్యుత్‌తో పని చేసే యీ "వ్యవస్థ"ను రేవులో ఏర్పాటు చేయడం దేశంలో యిదే మొదటి సారి. రేవు కార్యకలాపాలను మరింత యాంత్రికం చేయడానికి యిది ఒక చర్య.

శ్రీ మెంజిస్ మాట్లాడుతూ ఈ రేవు గుండా ఇనుప ఖనిజం ఎగుమతి చేయడంలో రేవు, ఎం. ఎం. టి. సి., ఎస్. ఎం. డి. సి. ఆగ్నేయ రైల్వేల మధ్య సహకారాన్ని సాధించాలని, యీ నాలుగు సంస్థలు మరింత సమర్థంగా పని చేయాలని కోరారు.



5 వ సర్గ

సందిశ్య రామం స్మృతిః
శ్వేతా విశ్వజిషేణి
పుంపిహలం సహాహాలు
వసిన మిద మబ్రవీన్ 1

అభిషేకం కోసం ఉపవాసవ్రతం అవలంబించు. రేపు అభిషేకం అని రాముడికి ఆజ్ఞాపించి పంపిన తరువాత దశరథుడు కుం నురుపును పిలిపించి ఇలా అన్నాడు:

గచ్ఛోపవాసం కాకుత్స్థం
కాంయాద్య రజనీ!
శ్రేయసే రాజ్య లాభాయ
పుష్యేణ యుక్తయుక్తయా 2

మహర్షా! ప్రజా క్షేమంకన్నా నా రాజ్య ప్రాప్తికి అనుకూల నీలోనూ నియమములలో ఉన్న తాపసుడే యుధిష్ఠిరుడు ఉపవాస వ్రతం చేయుంచవలసిందని మనవిచేస్తున్నాను.

అనేన స రాజాను
ముక్త్వోపేది నిదాం వరః
స్వయం వసిష్ఠో భగవాన్
యయౌరామనివేశనమ్ 3

ఉపవాసయుతుం రామం
మంత్రవి న్మంత్రకోవిదం
స రాజు భవనం ప్రాప్య
పిందుర్భాభి ఘనాకరం
త్రిః కర్త్వా రథోత్థాయ
వినేశ మనో నృపః 5

ఆలా పిమ్మట పుష్పపు పూలతో శయ్యాం మేళుంలాడ్చు రాముని నుండకు వెళ్ళి మూడు కక్ష్యలు లోపలనే దాటి లోపలికి ప్రవేశించాడు.

ల హాగరం భుషిం రామ
స్వర్గాన్ప మహాత్మనః
హాలాయ్యాథ సహాదార్థం
పిత్రాణా నివేదనాత్ 6

రాముడు అల్లంత దూరం గురువు పాదాన్ని పట్టుకొని కుం నురుపు పూజాడు. తత్పరిణామంలో రేవు మీదకు వచ్చాడు.

అభ్యర్థ్య స్వయమాసీనో ధ
శరథస్యాసనం పవిత్రః
పరిచారాన్ పరిచారయ
మాస్యార్థ్య శ్రద్ధయుతమ్ 7

గురువుగారు రథం ఎక్కగానే వెంటనే వచ్చి చేయవలసిన పనులను గూర్చి వివరించారు.

సమీక్షలు

2-2-1976 సోమవారం

శక నం. 1897 మాఘ మాసం 13

మేషం: వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సహనంతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి.

వృషభం: అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి.

మిథునం: అనుకూలమైన వార్తలను వింటారు. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు.

కర్కాటకం: మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. అనవసరమైన వ్యయం జరుగుతుంది.

సింహం: రావలసినడబ్బు వసూలయినికి అంటుతుంది. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి.

కన్య: రాజకీయ వ్యవహారాల్లో ప్రమాదం తుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

తుల: మిమ్మల్ని లాభించిన వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. పనిలో జాగ్రత్తపడాల్సి వస్తుంది.

వృశ్చికం: ఉద్యోగంలో గౌరవం పెరుగుతుంది. ఇతరుల వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి.

ధనుస్సు: మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

మకరం: మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ప్రయోజనకరం సంధానాలను జరుపగలరు.

కుంభం: వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. బంధు మిత్రులకు కలుస్తుంటారు.

మీనం: వ్యాపారంలో చికాకులు యేర్పడతాయి. సాహసిక వ్యవహారాల్లో నష్టం తాగలదు.

—మహేష్

మాధురిసమస్య

చిగళి చదువుల సమస్య

(10 రు. బహుమతి పొందిన లేఖ)

తమవే వయస్సువారు 300 మంది ఉన్నారుకాని పాఠశాల భవనం లేదు.

ఆర్. వెంకయ్య, చిగళి, ఆదవాని—2 (కర్నూలు.)

గంటల పంచాంగం

శ్రీ రాక్షస నం. మాఘ శుద్ధ విదియ 1976 ఫిబ్రవరి 2 సోమవారం శుద్ధ విదియ సా. 12—15, శతభిషం రా. 3—50, వర్జ్యం సా. 9—30 నం 11—15 కు.

1976 ఫిబ్రవరి 3 మంగళవారం శుద్ధ తదియ సా. 4—11, పూర్వాభాద్ర రా. 6—28, వర్జ్యం సా. 10.56 నం 12—42 కు.

లేఖలు

రెండు గంటలకన్నా లేటుగా రావా?

ఆర్యా, రైల్వేవారు ప్రజల, ప్రజాభీష్టం కోసం ఎన్నో సౌలభ్య పథకాలు ప్రవేశపెట్టి సౌల్యాలు కల్పిస్తున్నారు. అందరికు బాగానే వుంది. ప్లిటు సారం టిక్కట్టు ఖరీదు 0.50 పైసలు చేశారు. కాని దాని చెల్లుబాటును కేవలం రెండు గంటలు మాత్రమే (వాలిడ్ ఫర్ టూ అవర్స్) చేశారు. అంటే రూలు ప్రకారం ఒకసారి కొన్న ప్లిటుఫారం టిక్కట్టుతో 2 గంటలు కంటే ఎక్కువ సేపు ప్లిటుఫారం పై వుండరాదన్న మాట. అంటే మన రైలు బండ్లు ఎట్టి జరిస్థితులలోను 2 గంటలకంటే ఎక్కువ లేటు కావన్న నమ్మకం (గ్యారంటీ) మన రైల్వేవారు వున్నట్లు భావించారా?! ఉదాహరణకు ది. 3.12.75 న మధ్యాహ్నం గం. 2.35 ని. లకు రావలసిన నెం. 78 ప్యాసింజరు బండి ఇక్కడకు సాయంత్రం మహారు గం. 6.30 లకు వచ్చింది. అనగా మహారు 4 గంటలు లేటు. బండి ఇరులుదేరేది విజయవాడే అయినా ఆ లేటు కూడా 2, 3 సార్లు నోటిఫై చేశారు. (పేపరు) ఈ ప్రకారం ఆ బండి కోసం వచ్చినవారు రూలు మనసరించి ప్లాటుఫారంపై వుండటానికి 2 లేక 3 ప్లాటుఫారం టిక్కట్టు కొనాలా?! ఇది ప్రజలకు ఎంత అసౌకర్యం కలిగిస్తుందో (ముఖ్యంగా లూ ఎమర్జన్సీలో) అధికారులు ఆలోచించ ప్రార్థిస్తాను. రోజంతా వనికిచెచ్చే ప్లాటుఫారం టిక్కట్టు ఇస్తే, రైల్వేవారికు నష్టం కావచ్చును. కానినం. కాకపోతే స్వల్ప మార్పులు చేసి ఈ క్రింది సౌకర్యాలు కలిగించిన ప్రజలకు ఎంతో మేలు కలుగుతుంది.

1. ప్లాటుఫారం టిక్కట్టును "ఇన్ని గంటలు వెల్లవాలు (వ్యాలిడ్ ఫర్ అవర్సు) అని కాకుండా "ఫలాన బండికి లేక బండ్లకు (వాలిడ్ ఫర్ సో అండ్ సో ట్రైన్ ట్రైన్సు) వెల్లుతుంది అని యివ్వడం.

2. కంపల్సరీగా ప్రతి స్టేషన్‌లోను బుకింగ్ కిటికీవద్ద బండి లేటు వ్రాయించటం, నిరక్షరాస్యుల సౌకర్యార్థం లేటును కిటికీవద్ద చెప్పించటం లేక ఎవరూ తెలుపడం,

3. ఈ పైని సౌకర్యం కాని పరిస్థితుల్లో, యివ్వబడ్డ టిక్కట్టు పైనే బండి లేటునుబట్టి మైమును పెంచుతూ ఎండార్సుమెంటు చేయుంచడం.

ఆర్. ఎస్. చలపతిరావు, విటల్ నగరం, వీరాల.

కోసిగి కోరిక

ఆర్యా, మహబూబ్ నగర్ జిల్లాలోని కోసిగి గ్రామంలోని వెనుకబడిన తరగతుల వారికి, హరిజనులకి ఇళ్ల స్థలాలు ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

జి. కృష్ణగౌడ్, పార్టీయ్య గారి కుమారుడు, కరాలవాడి, కోసిగి, ఎం. న. జి.

బ్యాంకు లేదు

ఆర్యా, బీర్కూర్ గ్రామం పది గ్రామాల కూడలి. ఈ గ్రామంలో బ్యాంక్ సౌకర్యం లేకపోవటం శోచనీయం.

టి. రాములు, గాండ్ల బీసెట్టి కుమారుడు, బీర్కూర్, బాన్సువాడతాలూకా నిజామాబాదు జిల్లా. 503321.

కరెంటు మోటరులు

ఆర్యా, ఈ మధ్య ఇక్కడ మోటరు అని పెట్టింగికి తీసుకు పోయారు. కాని కరెంటు చార్జీలని ఏ విధంగా నిర్ణయిస్తున్నారో తెలియటం లేదు. ఇవి అధికం అవుతున్నాయి. చరిత్రలో పంకాలు వేస్తారు. అయినా కరెంటు వాడకం ఎలా పెరుగుతుంది? మోటరులని త్వరలో తప్పించి వెయ్యాలని మనవి.

పి. ఎం. కె. దుర్గ, వీరవాసరం, ప.గో.

అజిత్‌సింగ్‌నగరం అవసరం

ఆర్యా, అజిత్‌సింగ్ నగరంలో నివసించే వారికి అన్ని సౌకర్యాలు లోకిస్తున్నాయి. వారిలో ముఖ్యమయినది విజయవాడకి సుమారు 4 మై. దూరంలో కల తూటేపుకి ప్రయాణ కేంద్రం లేకపోవటం.

వింటనే మామాకుల సంక్షేమ కేంద్రం బసటి వెంకట్రావాలి.

కె. జోసెఫ్, జాయింట్ సెక్రటరీ హరిజన, క్రియస్తవ, దళిత జన సంక్షేమ సంఘం, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ— 11.

శిక్షణా కేంద్రాలలో శిక్షితులకి ఉద్యోగాలు

ఆర్యా, విజయవాడ, అనంతపురం, రాజమండ్రి, హైదరాబాదులలో సహకార శిక్షణ కేంద్రాలు కలవు. సహకార శిక్షణాలయాలలో ట్రెయినింగు పొందిన వారిలో ఎందరో సహకార సంస్థలలో ఉద్యోగాలు దొరకక కష్టపడుతున్నారు. వీరికి పలు శిక్షణా కేంద్రాలలో అవకాశాలు కల్పించవచ్చు.

కె. ప్రభాకరరావు, కో—ఆపరేటివు ట్రెయినీ, లయోలా కాలేజ్, విజయవాడ—3.

గ్రంథాలయ ఉద్యోగులస్థితి

ఆర్యా, అడుగక మునుపే ముఖ్యమంత్రి గారు వేతనాలు పెంచి ఉద్యోగుల కృతజ్ఞతకు పాత్రులయ్యారు.

కాని గ్రంథాలయాల ఉద్యోగుల రివిజన్ స్కేలు ప్రకటించలేదు. గ్రంథాలయాల మంత్రిగారు వారికి ఎన్నో సదుపాయాలు కలిగించి వారి కృతజ్ఞతకు పాత్రులయ్యారు. కాని ఇంకా చెయ్యవలసినది ఉంది. ప్రమోషనులు సక్రమంగా జరగాలి. గ్రాడ్యుయేటులు కొందరు గ్రేడు 2 లోనే ఉండి పోతున్నారు. వారికి వేతన స్కేలు తదూరు చెయ్యాలని మనవి.

ఎస్. కామేశ్వరరావు, 16—512 శ్రీనివాస అగ్రహారం, నెల్లూరు.

చిత్రవిచిత్రం

విజేతల ప

తమిళనాడులో రాష్ట్రపతిపాలన విధించిన అనంతరం ప్రశాంతస్థితి: కేంద్రం చర్యపై హర్షం

మద్రాసు, ఫిబ్రవరి 1: రాష్ట్రపతి పరిపాలన విధించిన అనంతరం తమిళనాడులో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగలేదని రాష్ట్రం అంతా ప్రశాంతంగానే వున్నదని ఇక్కడికి అందిన సర్వమానాలవల్ల తెలిసిందని నేడు అధికారవర్గాలు వెల్లడించాయి.

రాష్ట్రమంతటా సమావేశాలను, ప్రదర్శనలను 14రోజులపాటు నిషేధిస్తూ ఉత్తరువులు జారీ చేయబడినాయి. గవర్నర్ సలహా దారులుగా నియమించబడిన శ్రీ పి. కె. దేవ్, శ్రీ ఆర్. వి. సుబ్రమణ్యం నిన్నటి నుంచే అధికారాలను నిర్వహించడం మొదలు పెట్టారు.

సలహాదారులిద్దరిలోను, ప్రధాన కార్యదర్శి శ్రీ పి. నభానాయగంతోసహా గవర్నర్ నిన్న రాజభవన్‌లో చర్చలు జరిపారు. జిల్లా కలెక్టర్లందరికీ రాష్ట్రపతి ఉత్తర్వుల గురించి గత రాత్రి తెలియబరచడం జరిగింది. శాంతిభద్రతల పరిరక్షణకు తగు చర్యలు తీసుకోవలసిందిగా వారందరికీ ఆదేశాలు వెళ్ళాయి.

తమిళనాడు ప్రభుత్వం నిన్న బర్తరఫ్ చేయబడింది. శాసనసభను, ప్రభుత్వాన్ని రద్దుచేస్తూ రాష్ట్రపతి నిన్న ఉత్తరువులు జారీచేశారు. రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధించబడింది.

అవినీతి, అధికార దుర్వినియోగం దుష్పరిపాలన మొదలయిన అక్రమ మార్గాలను తమిళనాడు ప్రభుత్వం త్రొక్కిందని, పరిపాలనను ఈ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా కొనసాగించే అవకాశాలు కనిపించడంలేదని గవర్నర్ రాష్ట్రపతికి పంపిన నివేదికలో పేర్కొన్నమీదట ఈ చర్య తీసుకొనబడింది. 1971 లో జరిగిన ఎన్నికలు చెల్లుబడింది. 1971 లో జరిగిన ఎన్నికలు డి.ఎం.కె. ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చింది. ఈ సంవత్సరం మార్చి 31 వరకూతో ప్రభుత్వం గడువు ముగుస్తుంది.

డి. ఎం. కె. ప్రభుత్వం బర్తరఫ్ చేయబడినందుకు రాష్ట్ర పాత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పి. వెంకటరామన్ హర్షాన్ని వ్యక్తం చేశారు. దీనితో 9 సంవత్సరాల ఫాసిస్టు పాలన అంతమైనదని ఆయన వ్యాఖ్యానించారు. శ్రీమతి ఇందిరాగాంధీ నిరంకుశ ప్రభుత్వాన్ని రద్దుచేసి రాష్ట్రాన్ని రక్షించారన్నారు.

తమిళనాడు రాష్ట్రాన్ని రక్షించినందుకు మధుర ప్రజలంతా ఎంతో ఆనందిస్తున్నారని మధురలోని కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ ఏ. రత్నం ప్రధానికి పంపిన ఒక తంతిలో పేర్కొన్నారు. మధురలోని సాత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎల్. ఏ. డి. సుబ్బరామన్, తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మహాదేవన్ పిళ్ళై కూడా డి. ఎం. కె. ప్రభుత్వాన్ని రద్దు చేసినందుకు హర్షాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఏ. కె. సుబ్బుగ మందరం ఈ పని ఎంతో కాలం క్రితం చేసి వుండవలసిందన్నారు.

ఎం. జి. ఆర్. ఆనందం

డి.ఎం.కె. ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసినందుకుగానూ అన్నా డి.ఎం.కె. నాయకుడు శ్రీ ఎం. జి. రామచంద్రన్ హర్షాన్ని వ్యక్తం చేశారు. ప్రధాని శ్రీమతిగాంధీ అతి సాహసంతో ఈచర్య తీసుకున్నారని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు శ్రీమతి గాంధీ చేస్తున్న ప్రయత్నానికి తమ పార్టీ సహకారం వుంటుందని ఆయన జోడించారు.

'ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించడానికి ప్రధాని ఎటువంటి శౌర్యలేమీ తీసుకున్న మా పార్టీ ఆమెను బలపరచగలదు' అని ఆయన పేర్కొన్నారు.

పాత కాంగ్రెస్ మహాదేవన్‌పిళ్ళై వర్గం కార్యదర్శి సభ్యుడు శ్రీ శివాజీ గణేశన్ శ్రీ కామరాజ కంటు ఫలించాయని చెప్పారు.

కరుణానిధి సందేశం

తమ ప్రభుత్వం బర్తరఫ్ చేయబడిన వార్త తెలిసిన మీదట తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం కరుణానిధి ప్రజలకు ఒక సందేశాన్ని ఇస్తూ దౌర్జన్య హార్గాలకు పూనుకోవద్దని విజ్ఞప్తి చేశారు. కర్తవ్య దీక్షతోను, క్రమశిక్షణతోనూ సహనంతోనూ వ్యవహరించవలసిందిగా ప్రజలను ఆయన కోరారు.

గడచిన 9 సంవత్సరాలలో డి. ఎం. కె. ప్రభుత్వంతో సహకరించినందుకుగానూ రాష్ట్ర ప్రజలకు, ప్రభుత్వ అధికారులకూ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

హుజూర్ నగర్‌లో హైదరాబాద్ సేవింగ్ బాంక్ కి పాలసుంచికి గేదెలను కొనుక్కొనేందుకు ఇచ్చిన రు. 2000/— బంగారు నక్షత్రాన్ని చెక్కును ఎం. ఎల్. ఎ. శ్రీ కె. జితేంద్రరెడ్డి అందజేసిన దృశ్యం. పైన్ నుంచుని వున్నవారు తాసిల్దారు శ్రీ ఎం. సుధాకర్.

ఆర్థికంగా వెనుకబడిన వర్గాల బాలికలకు ఉచిత విద్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 31: ఆర్థికంగా వెనుకబడిన వర్గాల బాలికలకు కళాశాల స్థాయి వరకూ ఉచిత విద్యాసౌకర్యం కల్పించే విషయం ప్రభుత్వం ఆలోచించగలదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ వెల్లడించారు.

నేడిక్కడ జరిగిన విద్యార్థిసంఘ సభలో బహుమతి ప్రదానోత్సవానికి అధ్యక్షత వహిస్తూ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ పదవులలో ఎక్కువగా మహిళలనే నియమించే విషయం గూడా ప్రభుత్వం ఆలోచించ గలదని ఆయన హామీ ఇచ్చారు.

ఈ ఉత్సవంలో రాష్ట్ర గవర్నర్ శ్రీ మోహన్ లాల్ సుఖాడియా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రముఖ సినీ నటుడు శ్రీ ఎన్. టి. రామారావు సావనీరును ఆవిష్కరించారు. సంధ్యను సంత్రి శ్రీమతి లక్ష్మీదేవి కూడా సమావేశంలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ విద్యార్థినులు సమర్పించిన మహిజరులో ఒక్కొక్క అంశానికి అక్కడికక్కడ పిడివిడిగా సమాధానం ఇచ్చారు.

వరకట్న దురాచారాన్ని శాసనాల ద్వారా రూపు మాపడం సాధ్యం కాదనీ సంఘంలో పరివర్తన వస్తే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదని ఆయన అన్నారు. రాజధానిలో 13 లక్షల వ్యయంతో ఒక పారిశ్రామిక శిక్షణా సంస్థను నెలకొల్ప నున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.

గవర్నర్ శ్రీ సుఖాడియా ప్రసంగిస్తూ బాలికలు వేర్పాటు మనస్తత్వాన్ని అలవరచుకోరాదని, మహిళలకు ప్రత్యేకంగా కళాశాలలు, విశ్వ విద్యాలయాలు కావాలనేకన్నా బాలురతో కలిసి చదువుకునే ధైర్యాన్ని పెంపొందించుకోవడం అవసరమని ఆయన అన్నారు. ఎంతో అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాలకన్నా ఈ దేశంలో మహిళలకు పురుషులతో సమాన హక్కులు లభిస్తున్నాయని, దేశంలో అర్హత గల మహిళకు ప్రధానమంత్రి పదవి లభించిన దని గవర్నర్ అన్నారు.

శ్రీమతి లక్ష్మీదేవి మాట్లాడుతూ వృత్తి విద్యా కళాశాలల్లో యువకులను చేర్చుకునే ముందు వారి తలిదండ్రుల చేత కట్నం తీసుకోము అని ప్రమాణం చేయించాలని సూచించారు.

ప్రపంచ మంతటా ఈ సంవత్సరం మహిళా సంవత్సరంగా జరుపు కుంటున్నప్పటికీ ఈ దేశంలో ప్రతి సంవత్సరమూ మహిళా సంవత్సరమేనని శ్రీ ఎన్. టి. రామారావు హర్షధ్వనాల మధ్య అన్నారు. భారత దేశంలో మహిళకు ఎప్పుడూ గౌరవం వుందని, ఆలనాడు అర్ధాంగి లేనందువల్ల శ్రీరాముడికి యజ్ఞం చేసే అర్హత లభించ లేదని ఆయన అన్నారు.

అంతకుముందు విద్యార్థినుల సభ అధ్యక్షురాలు కుమారి పల్లవి మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేక విశ్వవిద్యాలయం కావాలని ప్రభుత్వోద్యోగాలలో సగం మహిళలకు కేటాయించాలనీ కోరారు.

వివిధ రంగాలలో ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థినులకు గవర్నర్ బహుమతులను పంచి పెట్టారు.

సభ ఉపాధ్యక్షురాలు కుమారి ప్రభావతి మోజెస్ వందన సమర్పణ చేశారు.

బీహారులో ఉభయ కాంగ్రెస్‌ల విలీనం

పాట్నా, ఫిబ్రవరి 1: పాతకాంగ్రెస్ బీహారు విభాగం నిన్న ఇక్కడ సమావేశమై కాంగ్రెస్‌లో విలీనం కావడానికి నిర్ణయించింది. ఈ సమావేశంలో ఈ మేరకు ఒక తీర్మానం ఆమోదించబడింది.

ఈ తీర్మానం ప్రతులను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బారువాకు బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సీతారాం కేసరికి కేంద్ర ఆరోగ్య మంత్రి డా. కరన్‌సింగ్‌కు పంపినట్లు బీహార్ యువజన కార్యాచరణ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ హరి నారాయణ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఉస్మానియా బి. ఎస్‌సి. బి. కాం., పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 1: ఉస్మానియా విశ్వవిద్యాలయం గత నవంబరు —డిసెంబరులో నిర్వహించిన బి. ఎస్‌సి. (పార్టు—II సప్లిమెంటరీ) బి.కాం. పార్టు II పరీక్షలలో దిగువ ప్రచురించబడిన క్రమసంఖ్యలు గల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు.

బి. ఎస్‌సి.

మొదటి డివిజన్

3437— బి. వెంకటరెడ్డి (బుచ్చిరెడ్డి కుమారుడు) ఆర్టు అండ్ సైన్సు కాలేజి, వరంగల్లు.

4939— మోతిలాల్ (గోవర్ధన్‌దాసు కుమారుడు) హిందీఆర్ట్సుకాలేజిహైదరాబాద్.

3505— కె. శ్రీరాములు (కె. శ్రీహరి కుమారుడు) ఆర్టు అండ్ సైన్సు కాలేజి, వరంగల్లు.

3483 4169 5474 4177 5370 5043 4823 3772 4158 5075 4931 5203 5652.

రెండవ డివిజన్

3410 51 64 68 70 79 81 3508 11 12 18 60 63 67 68 84 3603 20 21 25 33 34 35 36 52 54 61 66 67 68 69 74 3731 46 48 51 59 76 79 85 86 3804 19 23 25 28 33 47 49 51 52 3953 54 57 94 4014 15 18 19 75 77 88 90 93 4109 15 22 25 26 59 65 68 71 4200 01 14 16 4377 84 91 95 4403 04 21 32 4503 33 68 75 4618 25 26 28, 4701 05 16 4803 08 11 16 19 20 21 22 24 27 49 56 79 4921 26 36 64 65 68 70 5027 40 42 44 45 47 48 53 58 59 60 5109 25 43 46 50 51 76 77 85 89 94 96 5263 66 71 73 75 77 5364 69 75 93 98 5426 75 77 79 97 5557 73 5635 66 5708 23 25 26 34 35 36 48 55 56 58 61.

పాస్ డివిజన్

3405 09 38 41 45 76 3510 41 49 89 3606 47 53 58 63 64 75 3716 58 67 69 74 80 3806 07 10 26 31 40 3911 43 91 4013 47 49 84 92 4112 14 17 36 66 72 4215 4382 83 97 4402 52 4504 13 14 60 64 65 75 4617 4707 19 49 4800 02 26 51 55 57 62 82 4966 75 5016 17 19 25 38 73 5105 07 22 32 42 80 5224 61 65 72 5327 34 39 50 84 88 5476 88 5554 5634 56 67 5709 20 24 45 46.

బి. కాం.

మొదటి డివిజన్

36636 యాల్ల మాధవరెడ్డి (కృష్ణారెడ్డి కుమారుడు) లా కాలేజి వరంగల్లు.

రెండవ డివిజన్

33005 161 205 209 211 229 329 402 583 693 792 819 822 887 36012 069 078 081 082 083 155 156 160 163 165 167 202 208 210 218 222 225 229 234 403 574 603 672 686 37016 150 290 389 411 416 439 502 504 564 566 714 834 861 900 936, 38064 066 069 086 128 129 153 371 425 468 541 588 590 593 680 720.

పాస్ డివిజన్

35006 031 046 048 050 052 085 088 142 143 167 242 277 294 295 297 301 308 309 318 323 325 326 327 328 330 331 367 391 406 410 415 416 420 421 505 507 517 528 564 579 601 641 652 653 656 660 661 693 698 700 748 749 750 754 756 773 782 784 789 790 794 797 831 832 892 927 36011 031 064 127 134 157 158 159 161 211 213 220 221 224 230 237 262 264 284 306 354 358 360 369 370 479 492 554 556 577 581 583 584 585 610 613 617 679 689 697 805 806 811 815 869 892 902 905 910 911 935 938 952 971, 37003 017 018 029 030 031 054 056 103 112 124 133 143 149 154 156 160 165 167 168 170 171 174 176 195 200 201 202 203 205 276 278 287 289 386 390 393 399 402 403 406 420 423 424 429 440 505 510 567 573 592 605 684 742 744 757 781 788 811 817 820 821 870 871 879 940 957 977 985 38031 033 037 061 068 072 081 082 084 115 116 121 156 174 179 181 191 192 224 227 240 257 261 262 268 270 301 364 365 370 373 374 387 392 446 448 450 452 454 456 464 465 467 472 562 586 594 639 640 688 689 695.

ఉత్తరప్రదేశ్ స్త్రీకి పోస్టాఫీసు సేవింగ్సు రు 1 లక్ష బహుమతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: పోస్టాఫీసు పొదుపు పథకంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రీమతి పార్వతీదేవి రావత్‌కు రు లక్ష బహుమతి లభించింది.

రు 50 వేల ఇచ్చే అయిదు రెండవ బహుమతుల్లోనూ—రెండు బహుమతులు ఉత్తర ప్రదేశ్ స్త్రీలకే లభించాయి.

మదరాసు రేసులు

(అశ్వఘోష్)

మద్రాసు, ఫిబ్రవరి 1: ఆదివారం జరిగిన మదరాసు రేసుల ఫలితాలు :—

మొదటి రేసు

1. హాండేల్— విన్: రు. 14, ఫోర్ కాస్ట్: రు. 14.

రెండవ రేసు

1. రాయల్‌స్టాట్స్ — విన్: రు. 10, ప్లేస్: రు. 10, 2. మిస్‌మస్పెట్—ప్లేస్: రు. 10, ఫోర్‌కాస్ట్: రు. 5.

మూడవ రేసు

1. శ్రీలక్ష్మి—విన్: రు. 68, ప్లేస్: రు. 14, 2. స్కైర్‌డాన్స్—ప్లేస్:రు. 12, ఫోర్‌కాస్ట్: రు. 73.

నాలుగవ రేసు

1. ఫెస్ ది పేక్టస్—విన్: రు. 56, ప్లేస్: రు. 28, 2. హోప్రాబ్లమ్—ప్లేస్: రు. 20, ఫోర్‌కాస్ట్: రు. 157.

ఐదవ రేసు

1. స్పానిష్‌డాన్సర్—విన్: రు. 72, ప్లేస్: రు. 28, 2. పెదన్‌బాబు—ప్లేస్: రు. 22, ఫోర్‌కాస్ట్: రు. 348.

ఆరవ రేసు

1. పిడి వాక్—విన్: రు. 58, ప్లేస్: రు. 16, 2. లాయల్ రోమన్—ప్లేస్: రు. 14, 3. లట్స్‌పుల్‌డాడ్—ప్లేస్:రు. 12 ఫోర్‌కాస్ట్: రు. 175.

ట్రిబుల్: రు. 1497 (24 టిక్కెట్లు)
మొదటిపనాలా: రు.415 (142టిక్కెట్లు)
రెండవ తనాలా: రు 372(65టిక్కెట్లు)
జాక్‌పాట్: కారీడ్ హోవర్.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు :

అందరూ బాగుండాలి— దీపక్, అజంతా.
యువ్వసంకాటేసింది — ప్రభాత్, మీరా
పారడైజు,
వేములవాడ భీమకవి— శాంతి,
పిచ్చిమారాజు — సుదర్శన్ 70, అలంకార్
పాడిపంటలు—సుదర్శన్ 35, రాజేశ్వర్
ఎదురులేని మనిషి— వెంకటేశ, సెలక్ట్,
పిచ్చివుల్లయ్య — కమల్
దేవుడుచేసిన మనుషులు అప్సర
సోగ్గాడు — బసంత్, చిత్రాణి.
తెనాలి రామకృష్ణ— అంజలి.
పాండవ వనవాసం — సాగర్.
ముత్యాల ముగ్గు— రీగల్, సోబుల్
కర్ణ — స్వామి, సత్యా,
స్వర్గం నరకం — సంగం
శ్రీగారి మహాత్మ్యం బాలాజి

హిందీ:

సలాకేస్ — విక్రాంతి, శామ్, స్కైలైన్ అల్కా, సంగీత్,
టోటాగ్— అశోక్, నటరాజ, ఆశా, శోభన
ఔపా — లత,
సి. ఐ. డి. — జమ్రుద్,
చోరీ మేరా కామ్ — రాహుల్ మహల్,
కాలాసోనా — కల్పనా,
ఏక్ ముసాఫిర్ ఏక్ హసీనా — మనర్వా
రోటీ — శేష్‌మహల్.
ఆ గలే లగ్ జా — డ్రీంలాండ్,
మజిలేలో — ప్రకాష్,
సన్యాసి — రాయల్,
ఉల్‌జన్ — దిల్ షాద్.
షోలే — రామకృష్ణ 70, మనోహర్,
గీత్‌గాతచల్ — రామకృష్ణ 35.
వారంట్ — నవ్‌రంగ్, ప్రశాంత్,
ఏస్ ఈవెనింగ్ ఇన్ పారి — పారెస్,
ప్రాన్‌జాయే పర్‌వచన్ నజాయే —సుధ,
ఆఖరీదాన్ — తాజమహల్
ప్రేమ్‌పర్వత్ టివోలి
హమ్ రాహ జగత్

ఇంగ్లీషు

బ్లాక్ హెడ్స్ — లిబర్టీ
ది కేజీ బాయిస్ ఆఫ్ ది సూపర్ మార్కెట్ — శ్రీనివాస
టెల్‌డెమ్ విర్రి బాయి ఈజు హియర్— —ప్లాజా
ది కోబ్రా — లైట్ హౌస్

ఉదయంసినిమాలు

తెలుగు :

విచిత్ర దాంపత్యం మీరా
లవ్ ఇన్ ఆంధ్ర వెంకటేశ
అంతస్తులు ప్రభాత్
పంచకళ్యాణి టొంగలరాణి సాగర్
మురళీకృష్ణ దీపక్
ఉండమ్మా బొట్టు పెడతా కమల్
రాజయోగం సుదర్శన్—70
రాణిరత్నప్రభ సుదర్శన్—35
దీక్ష సంగం

హిందీ:

జవానీ దివానీ శ్రీనివాస
రేషమ్ కి డోరీ నటరాజ
పరాయాధన్ దిల్‌షాద్
లోఫర్ కృష్ణ
టో టాక్ విక్రాంతి
గాయ్ అపుర్ గోరీ బసంత్
లజబతి అశోక్

ఇంగ్లీషు

ది క్రిమినల్ పికడ్ సంగీత్

కారు డిక్కీలో ఇద్దరు స్త్రీల శవాల ఉదంతం

(స్వకీయ విలేఖరి)

గుడివాడ, జనవరి 30: నిన్న పట్టణ పరిధి, దుర్గలో గుడివాడ పామర్రురోడ్డుపై రెండు శవాలను టాక్సీడిక్కీలో అనుమానాస్పద పరిస్థితులలో తీసుకుని వెడుతుండగా గుడివాడ పట్టణ సబ్‌ఇన్స్పెక్టర్ శ్రీ ఎ. సూర్యనారాయణరెడ్డి టాక్సీని అటకాయించి పట్టుకున్నారు.

పోలీసుల కథనం ప్రకారం కాకినాడలో ఆఖరు సంవత్సరం ఎం. బి. బి. ఎస్.చదువుతున్న ఎస్. గోపాలకృష్ణమూర్తి భార్య సీతా తాయమ్మ (వయస్సు 20) ఆమె అక్క పితంతువుఅయిన నక్కబాలు (వయసు 35) శవాలని తెలియవచ్చింది.గతరాత్రి కాకినాడలో వారింట్లో ఆత్మహత్య చేసుకున్నారని, అక్కడ తమవారెవరూ లేనందున తమ స్వగ్రామమైన దివితాలూకా ఉల్లిపాలెంకు ఈ రెండు శవాలను, శ్రీగోపాలకృష్ణమూర్తి, కడివెడుమూడుడు, మరియొక స్నేహితుడు కలసి తీసుకుని వెడుతున్నట్లూ వారు చెప్పారు. కాకినాడలో తమ కొడుకు కోడలు చనిపోయారని తెలుసుకొంటున్న తనకుమారుని (13) చూడటానికి నక్కబాలు నాలుగైదు రోజులక్రిందట కాకినాడ వెళ్ళినట్లు తెలిసినది. గుడివాడ సబ్‌ఇన్స్పెక్టర్ శ్రీ సూర్యనారాయణరెడ్డి ఈ కేసును రిజిస్టరు చేసి దర్యాప్తు సాగిస్తున్నారు.

కాకినాడ నుంచి ఆంధ్రపత్రిక విశేషాలు ఇలా తెలుపుతున్నారు. "రంగరాయ వైద్య కళాశాలలో ఎం. బి. బి. ఎస్.ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థి గోపాలకృష్ణమూర్తి భార్య సీతా తాయమ్మ. ఆమె తోడికోడలు మరణించిన పరిస్థితి కారణాలు అంతుపట్టని విధంగా వున్నది. పితృస్థానదేవాలు నిన్న ఉదయం కాకినాడ పిఠాపురంలోని పైడాభవనంలో వారి నివాసంలో కనుగొనబడ్డారు. గోపాలకృష్ణమూర్తి ఆఖరిసారిగా దివితాలూకా ఉల్లిపాలెంకు ఈ రెండు శవాలను, శ్రీగోపాలకృష్ణమూర్తి, కడివెడుమూడుడు, మరియొక స్నేహితుడు కలసి తీసుకుని వెడుతున్నట్లూ వారు చెప్పారు. కాకినాడలో తమ కొడుకు కోడలు చనిపోయారని తెలుసుకొంటున్న తనకుమారుని (13) చూడటానికి నక్కబాలు నాలుగైదు రోజులక్రిందట కాకినాడ వెళ్ళినట్లు తెలిసినది. గుడివాడ సబ్‌ఇన్స్పెక్టర్ శ్రీ సూర్యనారాయణరెడ్డి ఈ కేసును రిజిస్టరు చేసి దర్యాప్తు సాగిస్తున్నారు.

పోలీసులు కథనం ప్రకారం కాకినాడలో ఆఖరు సంవత్సరం ఎం. బి. బి. ఎస్.చదువుతున్న ఎస్. గోపాలకృష్ణమూర్తి భార్య సీతా తాయమ్మ (వయస్సు 20) ఆమె అక్క పితంతువుఅయిన నక్కబాలు (వయసు 35) శవాలని తెలియవచ్చింది.గతరాత్రి కాకినాడలో వారింట్లో ఆత్మహత్య చేసుకున్నారని, అక్కడ తమవారెవరూ లేనందున తమ స్వగ్రామమైన దివితాలూకా ఉల్లిపాలెంకు ఈ రెండు శవాలను, శ్రీగోపాలకృష్ణమూర్తి, కడివెడుమూడుడు, మరియొక స్నేహితుడు కలసి తీసుకుని వెడుతుండగా గుడివాడ పట్టణ సబ్‌ఇన్స్పెక్టర్ శ్రీ ఎ. సూర్యనారాయణరెడ్డి టాక్సీని అటకాయించి పట్టుకున్నారు.

అతడు 150 గార్డినాల్‌మాత్రలు (నిద్రమాత్రలు)అమెకు ఇచ్చి, బాగా నిద్రపోతానికి రోజుకు ఒకటి లేక రెండు చొప్పున వేసుకోమన్నాడట. బుధవారంరాత్రి ఈ నిద్రమాత్రలన్నింటిని తోటికోడల్లిద్దరు మింగివేసివుండవచ్చునని భావించబడుతోంది.

ఇంటియజమాని ఈ వార్తను పోలీసులకు తెలియ పరిచాడు. పోలీసులు వచ్చేలోగా గోపాలకృష్ణమూర్తి టాక్సీ తీసుకుని, ఈ ఇద్దరి మృతదేహాలను వారి స్వస్థలమైన కృష్ణాజిల్లా దివితాలూకాలోని ఉల్లిపాలెంకు తీసుకువెళ్ళాడు.

ఈ సమాచారం అందగానే పోలీసు డ్యూటీ మేజిస్ట్రేటు సూపరింటెండెంటు శ్రీ ఎం. ఎస్. నాయుడు, క్రైంబ్రాంచి ఇన్స్పెక్టర్ శ్రీ డి. నాగభూషణం కలసి ఈ సంఘటన జరిగిన చోటికివెళ్ళి, హోటల్ గుడివాడ, చల్లపల్లి, ఇతర ప్రాంతాల పోలీస్ ఇన్స్పెక్టర్లకు హెచ్చరికలేసి, ఈ మోటారు టాక్సీని అడ్డగించి, ఈమృతుల భౌతిక కాయాలను శవపరీక్ష నిమిత్తం పంపవలసిందని, గోపాలకృష్ణమూర్తిని కాకినాడ పంపవలసిందని ఆదేశించారు. ఈ టాక్సీని గుడివాడ వద్ద అడ్డగించి మృతుల శవపరీక్ష నిమిత్తం పంపారని తెలుస్తుంది. ఈ శవపరీక్ష నిమిత్తం పోలీసులు గోపాలకృష్ణమూర్తిని, పోలీసులు పట్టులు చేసి నిమిత్తంకాకినాడకు పంపినారు.

రాజధాని వార్తలు

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయ ద్వితీయ స్నాతకోత్సవం 2జనవరి సాయంత్రం 4—45కు పబ్లిక్ గార్డెన్స్ లోని బాపూజీ హాలులో జరుగుతుంది.

ఇందులో ఇంధన వాయువుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. ఓ. ప్రసాద్, స్నాతకోపన్యాసం చేస్తారు.

నాణెముల ప్రదర్శన

26 తేదీ మధ్యాహ్నం 2 గంటలకు నిజామ్ కాలేజీలో ఏర్పాటు చేయబడిన నాణెముల ప్రదర్శన ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ పి. జగన్మోహన రెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు.

కిర్లోస్కర్ పంప్‌సెట్



రీజనల్ డిస్ట్రిబ్యూటర్సు:

మి కోయల్ సేల్స్ అండ్ సర్వీస్, 1వ అంతస్తు, 'చంద్రలోక్', 111, సరోజినిదేవిరోడ్, సికింద్రాబాద్

అధీకృతడీలర్లు: ★ చంద్రా జనరల్ స్టోర్సు, గిద్దలూరు, ప్రకాశం జిల్లా ★విజయవాడ అగ్రికల్చరల్ ఏజన్సీస్, 7-4-394 బెంకిరోడ్, విజయవాడ. ★ పాగర్ ఏజన్సీస్, బస్టాండు ఎదుట, నిర్మల్, ఆదిలాబాద్ డిస్ట్రిక్టు. ★ పలుమచ్చు కొండయ్య&కో,ఉస్మాన్ గంజ, కరీంనగర్. ★ శివఇంజినీరింగ్ ఆండ్‌కో., స్టేషన్ రోడ్, గుంటూరు. ★ శ్రీబుచ్చిబాబు హార్డవేర్ ఇంజినీరింగ్ కం., బాబురాజేంద్రప్రసాద్ రోడ్, విజయవాడ. ★ మంటా అండ్ కం (ప్రైవేట్ లిమిటెడ్), 128 బజార్‌ఘాట్ రోడ్, హిమాయత్‌నగర్, హైదరాబాద్, నారాయణ రోడ్, వరంగల్ = సుభాస్‌రోడ్, బస్టాండు దగ్గర, నల్గొండ. ★ ఎస్టేరి ట్రేడర్స్, పుల్లేదార్‌పేట, నెల్లూరు., *మునూ: ఏజన్సీస్, మెయిన్‌రోడ్, కడప. * వినాయక ఇంజినీరింగ్ కంపెనీ, పాన్నియమ్మన్ కోయిల్‌స్ట్రీట్, ఏలూరు., * వెంకటేశ్వరా ఇంజినీరింగ్ కంపెనీ, జి. టి. రోడ్, అనకాపల్లి, వైజాగ్ డిస్ట్రిక్టు. శ్రీకాకుళం., శ్రీకాకుళం డిస్ట్రిక్టు., * ఎం.ఎస్.జె. రామప్పన్నయ్య అండ్ కో, మ్యాకీస్ ఎదుట, నెల్లూరు, * ఎం. ఎస్. పి. వి. మాధవరావు&సన్స్ అండ్ కో, 52-213 బస్ స్టాండ్‌సెంటర్, ఖమ్మం డిస్ట్రిక్టు., * శ్రీ సూర్యా ఇంజినీరింగ్. కో., 3 లైన్, కొత్తఅగ్రహారం, విజయనగరం., ఎం.ఎస్. కృష్ణారావు అండ్ బ్రదర్స్, సూర్యాభాగ్, విశాఖపట్నం., విశాఖపట్నం డిస్ట్రిక్టు., * మిత్రా ఏజన్సీస్., రాజగోపాలాచారి స్ట్రీట్, గవర్నర్‌పేట, విజయవాడ 2., కృష్ణా డిస్ట్రిక్టు., * స్పేర్ అండ్ సప్లయిర్స్ 148 1 2., రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-3., * అగ్రికల్చరల్ ట్రేడర్స్, కామారెడ్డి, నిజామాబాద్ డిస్ట్రిక్టు. * వేణివెట్ట ఇంజినీరింగ్ కో, జవహర్‌లాల్‌నెహ్రూ పార్క్, మెదక్, మెదక్ జిల్లా, * రమేష్ మెడికల్ అండ్ ఎలక్ట్రికల్ స్టోర్సు, బోడన్‌తాలూకా, ఆదిలాబాద్ డిస్ట్రిక్టు., * వెంకటేశ్వర మిల్ స్టోర్సు, మెయిన్ రోడ్, చోడవరం, వైజాగ్ డిస్ట్రిక్టు., * పాండురంగా ఇంజినీరింగ్ కో., 1-2-122/1, బస్‌స్టాండు, స్టేషన్ రోడ్, నిజామాబాద్‌నగర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఇరిగేషన్ అండ్ పవర్ (ప్రాజెక్ట్సువింగ్) డిపార్టుమెంటు

సూపరింటెండింగ్ ఇంజినీర్‌వారి కార్యాలయం, ఎన్. ఎస్. సి. సర్కిల్ టేకులపల్లి, ఖమ్మంజిల్లా.

టెండరునోటీసు 20/SE (T) 75-76 తేది 22-1-1976

నెం. D B/M 39/257 M Dated 22-1-1976.

ఈ క్రిందపేర్కొన్న పనులకు రిజిస్టర్డు కంట్రాక్టర్లనుండి చేత్వేరుగా సీలువేసిన టెండర్లను సూపరింటెండింగ్ ఇంజినీర్ (ఇరిగేషన్) నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్స్ సర్కిల్ వారిచే టేకులపల్లిలోని వారి కార్యాలయంలో 21-2-1976 మ. 3 గంటల వరకు స్వీకరించి అదే రోజు సా. 4 గంటలకు తెరవబడును.

వ.నెం	పనిపేరు	మొత్తం విలువ (రూ.లక్షలలో)	కాంట్రాక్టు విధానము	ధరావతు మొత్తం	టెండరు షెడ్యూలు ఖరీదు	పనిపూర్తిచేయ వలసిన కాలము	టెండరు పెట్టుటకు అర్హతగల కంట్రాక్టర్ల రిజిస్టర్డు తరగతి
1	2	3	4	5	6	7	8
1.	21వ మెయిన్ బ్రాంచికెనాల్ మై. 2/0నుండి3/0వరకు మట్టిత్రవ్వకం మిగులుపనులు	8-00	ఎల్.ఎస్.	రు 12000	రు. 50-00 + రు. 2-13 సేల్స్‌టాక్సు	12 నెలలు	II వ తరగతి అపై తరగతులు
2.	21వ మెయిన్ బ్రాంచిక



పద్మశ్రీ పిక్చర్సు
అందరూ బాగుండాలి
దర్శకత్వం పి. పుల్లయ్య
సంగీత దర్శకుడు విశ్వనాథన్ రామమూర్తి


రిపబ్లిక్ దినోత్సవంనాడు నాగార్జునసాగర్‌కు విహారయాత్ర వెళ్లిన ఆంధ్రపత్రిక హైదరాబాద్ ఆఫీసు సిబ్బందిలో ఒక బృందం.

కృష్ణ సమర్పించు పద్మాలయా ఆర్ట్ పిక్చర్స్
పాడిపంటలు
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం కె. విశ్వనాథ్ — సంగీతం కె. చక్రవర్తి
నిర్మాత డి. మధుసూదనరావు
రకమెండు చేస్తున్నావా? ఏమైనా మేనేజరా?
అయ్యయ్యో! మీరు పైనుండగా మేస్త్రీ మాత్రం! ఏం లాభం! గొంతుచిగుతుందో?
తారకరామ నవభారత్ శ్రీతారకరామ
SHANKAR RAMA

అణు పరిశోధనలో తిరిగి కెనడా సహకారం

అట్టావా, ఫిబ్రవరి 1: అణుపరిశోధనా రంగంలో భారత్‌కు సాంకేతిక సహాయం కెనడా పునరుద్ధరించదలచిందని కెనడా విదేశీ వ్యవహారాలమంత్రి అలాన్ మెకెన్ జ్జీ రెలియ చెప్పారు. 1974 మేలో భారత్ అణుశక్తి పరిశోధన జరిపినప్పుడు ఈ సహకారం రద్దయింది.

దక్షిణ కొరియా, అర్జెంటైన్‌లతో ఇలాంటి సహకారానికి జరిగిన ఒప్పందంలో తగు రక్షణలు చేర్చడం జరిగిందని ఆయన ప్రకటిస్తూ, ఈ విషయం తెలియచేశారు. భవిష్యత్తులో భారత్‌తో ఇలాంటి పరస్పర పైనే ఈ సహకారం కొనసాగగలదని ఆయన సూచించారు. ఇరవరో ఈ సహకారం రద్దు కావడం "ఉభయులూ విచారకరమే" అన్నారు.

ఇదే విషయం మీద విరుడు ఉభయ దేశాలూ చర్చలు జరిపాయి, కాని అవి ఫలించలేదు.

అంతర్‌రాష్ట్ర దొంగ రవాణాదారులకు శిక్షలు

హైదరాబాదు, ఫిబ్రవరి 1: రు. 3220 విలువ చేసే 15 క్వింటాళ్ల బియ్యాన్ని జప్తుచేసి ప్రకాశ్, అబ్దుల్ రహీమాన్ అనే ఇద్దరు అంతర్‌రాష్ట్ర దొంగ రవాణాదార్లను అరెస్టు చేశారు. సికింద్రాబాదులోని 13వ మెట్రోపాలిటన్ మ్యాజిస్ట్రేట్ కోర్టు వారు జనవరి 28 నాడు ఇద్దరికి 3 సంవత్సరాల కఠిన జైలు శిక్ష విధించారు.

హైదరాబాదులోని నగర విభాగం నిఘా సిబ్బంది 1975 డిసెంబరు 3వ నాంపల్లి రైల్వే స్టేషన్‌లో దొంగతనంగా రవాణా చేస్తున్న యీ బియ్యాన్ని దొంగరవాణా దార్లను పట్టుకున్నారు.

యాజమాన్యాలు యజమాన్ల నుంచి విడిపోవాలి: పయి సూచన

బొంబాయి, ఫిబ్రవరి 1: కంపెనీల సొంతదారులనుంచి యాజమాన్యాలను విడదీసి వాటి సామర్థ్యాన్ని మెరుగుపరచడమేలాగా అన్న విషయం ఆలోచించాల్సిన సమయం వచ్చింది అని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పయి అన్నారు.

"జాతి జీవితంలో వస్తున్న మార్పులను గమనించి యాజమాన్యాల వృత్తి సామర్థ్యం పెంచేదెలా" అనే విషయంమీద బొంబాయి మేనేజిమెంటు సంఘంలో ప్రసంగిస్తూ, "ఇ దంత తేలికయిన దేమీ కాదు. అయితే కొన్ని రకాల క్రమశిక్షణలకు లోబడి వీటి సామర్థ్యాన్ని పెంచేందుకు, క్రమంగా వాటిని తీర్చిదిద్దేందుకు ప్రయత్నించాలి. దీని అవసరాన్ని గుర్తించాలి" అన్నారాయన.

ఎవరూ ఒక సంస్థకుమించి మేనేజింగ డైరెక్టరుగా ఉండటాన్ని కంపెనీ లా అంగీకరించదు. కొన్ని సందర్భాలో అలా ఉండటం తప్పనిసరి అయితే ప్రభుత్వ అనుమతి పొందాలి అని శ్రీ పయి చెప్పారు. శారీరకంగాను, తదితరరంగాను మేనేజింగ్ డైరెక్టర్లు తమ కార్యక్షేత్రాలకు దూరంగా ఉన్న సందర్భాలు చాలా ఉన్నాయి అని చెప్పారు. మేనేజింగ్ డైరెక్టరు కంపెనీకి పూర్తికాలం పని చేసేవాడుగా ఉండాలి. కంపెనీ వ్యాపారాన్ని అభివృద్ధి పరచాలి. ఉన్న వనరులను ప్రయోజనాత్మకంగా ఉపయోగించ గలగాలి. ఈ ఉద్యోగుల సామర్థ్యాన్ని పరిశీలించేందుకు అప్పుడప్పుడు పరీక్షలు జరపడం బాగుంటుందని సూచించారు.

ఉత్పత్తి ఖర్చు లెంత ముఖ్యమో, పంపిణీ కయ్యే ఖర్చులు కూడా అంతే ముఖ్యమైనట్టి వన్నది మనం గుర్తించలేకపోయాం అన్నారాయన. వ్యవసాయం, పారిశ్రామికోత్పత్తి అనంతరం మూడవ పెద్ద రంగం పంపిణీయే నన్నది మీకు తెలుసు. మధ్య దళారీలను తొలగించి రవాణా, సరుకునిల్వ, వినియోగదారులకు అందుబాటైన చోట్లకు సరుకుల సరఫరా చేయడంలో చాలా ఖర్చు తగ్గించి పొదుపు చేయవచ్చు, అని శ్రీ పయి అన్నారు.

ఈ విషయమై ఇంతకాలంగా శ్రద్ధవహించ లేదు. ఇప్పు డిది అవసరం అని చెప్పారు. ఇదొక్క పయివేటు రంగానికే కాదు, ప్రభుత్వ, సహకార రంగాలకు కూడా వర్తిస్తుంది. వీటిలో చివరిది ఉత్పత్తి రంగంలో, ముఖ్యంగా చక్కెర ఉత్పత్తిలో చాలా ప్రముఖ పాత్ర వహిస్తాందని గుర్తు చేశారు.

ద్రవ్యోల్బణాను అదుపుచేసి, ఆర్థిక తదితర క్రమశిక్షణలను అమలు చేయడంలో, ఇంతకాలంగా ప్రభుత్వ రక్షణ, రక్షణ మార్కెట్టు, చౌకగా లభించి కార్మిక బలంతో పని చేస్తూ లాభా లార్జించే పరిశ్రమలు ఒక్కసారిగా కొత్త పరిస్థితి నెదుర్కోవాల్సి వచ్చిందన్నా రాయన. ఇంతకాలం ఇది దుబారా ఖర్చులతో కూడిన లోప భూయిష్టమైన పద్ధతిలో ఉత్పత్తి కొనసాగించాయి. ధరలను అదుపు చేసేందుకు, గుప్తధనాన్ని బయటికి లాగేందుకు, పన్నుల ఎగవేత నరికట్టేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యతో పెక్కు రంగాలలో మంచి ఫలితాలు కనిపిస్తున్నాయి అన్నారు.

ఆర్థికాభివృద్ధికి ఇప్పు డున్నంత అనుకూల పరిస్థితి ముందెన్నడూ లేదు. ఇక్కడే యాజమాన్యాల సామర్థ్యం పరీక్షకు లోనైంది. ఖర్చులలో పొదుపు సాధించి ధరలు తగ్గించాల్సిన స్థితి ఏర్పడింది. సరుకుల నాణ్యతను కాపాడాల్సి వచ్చింది, అని శ్రీ పయి వివరించారు.

మీ రిప్పు డీ విషయాలను అశ్రద్ధచేస్తే అది మీకే నష్టం. వినియోగదారుని ఫలానా వస్తువు మీరు చెప్పిన ధరకే కొనమని ఇప్పుడు మీరు బలవంతం చేయలేరు. సమర్థుడైన ప్రతి మేనేజరుకు ఈ సంగతి బాగా తెలుసు అని పేర్కొన్నారు.

బాంబులు విసరగా ఐదుగురి మృతి

బీహార్ షరీఫ్ (బీహార్), ఫిబ్రవరి 1: జనవరి 28 న ఈ సమీపంలో నూర్‌సరాయ్ పోలీసు స్టేషను క్రింద వున్న బాలచంద్ ఘాట్ గ్రామంలో కొంత మంది దుండగులు బాంబులు విసరగా ఐదుగురు అక్కడికక్కడ మరణించినట్టు, ఇక్కడికి అందిన అధికార వర్తమానం తెల్పుతున్నది.

ఇంతవరకు ఇద్దరిని అరెస్టు చేశారు. రవుడీ అని చెప్పబడుతున్న వీరిపై కేసు పెట్టబడింది.

చాస్‌నలాలో చనిపోయిన వారిబంధువులకు ఉద్యోగాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: చాస్‌నలాగనిలో సంభవించిన ప్రమాదంలో మృతుల బంధువులు 12 మందిని ఫిబ్రవరి 1 నుంచి సెంట్రల్ రిజర్వు పోలీసు దళంలో కాన్‌స్టబుల్స్‌గా రిక్రూట్ చేస్తున్నట్లు అధికార ప్రకటనలో తెలుపబడింది.

గనినుంచి నిన్న తొలిసారిగా ఇద్దరు పర్యవేక్షక అధికారుల శవాలు ఇవతలకు తీసుకువచ్చారు. ఆ ఇద్దరు సి. ఉపాధ్యాయ (సీనియరు వోర్కర్) టి. ఆర్. సర్కార్, (మైనింగు సర్దార్) అని గుర్తించారు.

అసెసరు దామోదర్ పాండే (ఎం. పి.) మరి కొందరు అధికారులు ప్యానెల్ సందర్శించినప్పుడు అక్కడ శవాలు ఏవీ కనుపించలేదు. కాని ఆ పిదప సహాయ కార్యకలాపాలు సాగిస్తుండగా శవాలు కనుగొనబడినవి.

ఈ ఇద్దరు నీటిలో మునిగి పోయారా లేక ఆకలి, వాతావరణపు వత్తిడి వంటి కారణాలు మూలంగా మృతి చెందారా అనే విషయం తెలుసుకోవడానికి ఇప్పుడు వీలు కలుగుతుంది.

50 పారిశ్రామిక ప్రాజెక్టులలో వరమాన దేశాల సహకారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: వర్ధమాన దేశాలు సహకరించగల 50 పారిశ్రామిక ప్రాజెక్టులను ప్రాంతీయ నదస్సు గుర్తించింది.

ఈ ప్రాజెక్టులలో వ్యవసాయ ప్రాతిపదిక పరిశ్రమలు, రసాయన పరిశ్రమలు, ఇంజనీరింగ్, మెటలర్జికల్ పరిశ్రమలు మొదలైనవి వున్నాయి. 30 ప్రాజెక్టులు త్వరలోనే ఒక రూపం దాలుస్తాయి.

శాస్త్రజ్ఞులకు అవార్డులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: పశ్వ, పశుగణ, వ్యవసాయ రంగాలలో విశేష కృషిచేసి పరిశోధనల ద్వారా సత్ఫలితాలు సాధించిన శాస్త్రజ్ఞులకు కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం అవార్డులు, బహుమతులు అందచేశారు.

వ్యవసాయ పశుగణ శాస్త్రాలలో హిందీలో ప్రామాణికమైన స్వతంత్ర రచనలు చేసిన రచయితలకు కూడా మంత్రి బహుమతులు అందచేశారు.

భారత వ్యవసాయ పరిశోధన మండలి వార్షిక సమావేశాలలో ఈ బహుమతులు అందచేయబడ్డాయి. అఖిలభారత ప్రతి అభివృద్ధి మండలికి చెందిన 9 మంది శాస్త్రజ్ఞులకు బృందపరిశోధనకు సంబంధించిన అవార్డు బహూకరించబడింది.

సిద్దిపేటలో కావ్యావిష్కరణ

సిద్దిపేట, ఫిబ్రవరి 1: స్థానిక సాహితీ వికాస మండలి ప్రచురించిన శ్రీ కొండపాక రంగాచార్యులు రచించిన "పూహ్ లహరి" అనే కావ్యము శ్రీ యస్. వెంకటరావు అధ్యక్షతను జరిగిన సభలో శ్రీ కె. గంగారెడ్డి ఆవిష్కరించారు. తొలుత శ్రీ అష్టకాం నరసింహా రామశర్మ స్వాగతం పలికారు.

మండలి అధ్యక్షుడు శ్రీ వేనుగంటి నర్సింహాచార్యులు రచి 'పూహ్ లహరి"లో భావుకతాధ్యాత్మిక భావాలు చక్కని సమన్వయం సమకూర్చారని శ్లాఘించారు. శ్రీ వెంకటరావు కావ్యంలో గొప్ప భావబలం ఉందని కొనియాడారు.

మండలి కార్యదర్శి శ్రీ ఎల్. బన్నారం కవిని పూలు వస్త్రాలతో సన్మానించారు. శ్రీ ఎ. నర్సింహా రామశర్మ కవిని సత్కరించారు. శ్రీ పి. నారాయణరెడ్డి అతిథులతో ప్రశంసా వాక్యాలు పలికారు. తరువాత శ్రీ రంగాచార్యులు తమ పూహ్ లహరినుండి కవితలు వినిపించి సభను రంజింపజేశారు.

శ్రీ వేదాంతాచార్యులు స్వాగతం పలికారు. కార్యదర్శి శ్రీ బి. బిట్టు రామశర్మ ప్రతిజ్ఞతంలో సమావేశము ముగిసింది.

(స్వ. వి.)

అంతర్జాతీయ సమాచారం

గుప్త ధనాన్ని వెల్లడిచేయని వారిపై చర్య

బొంబాయి ఫిబ్రవరి 1: గుప్త ధనాన్ని స్వచ్ఛందంగా వెల్లడిచేసే పథకం క్రింద పన్ను ఆదాయాన్ని, గుప్తధనమును వెల్లడి చేయకుండా పూరుకున్నవారిపై కేంద్రప్రభుత్వం కఠినమైన చర్య తీసుకోవా లనుకుంటున్నదని సరాసరి పద్దుల మందరి అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. నెహతా తెల్పారు.

కేంద్ర ప్రభుత్వం ఆయనకు 'పద్మభూషణ్' బిరుదునిచ్చి సత్కరించిన సందర్భంలో ఆదాయం పన్నుశాఖ అధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగత సత్కారాలు జరిపింది శ్రీ నెహతా జవాబిస్తూ కొంత మంది గుప్తధనాన్ని ప్రకటించడానికి ఇవ్వబడిన చివరి అవకాశాన్ని వినియోగించుకోకుండా పూరుకున్నట్లు తెలియవచ్చిందని, వారిపై గట్టి నిఘా ఉంచబడిందని, తగినంత సాక్ష్యం దొరకగానే వారివద్ద నుండి రావలసిన ఆదాయాన్ని, సంపదను ప్రభుత్వం రాబట్టుకుంటుందని చెప్పారు.

కర్నూలు జిల్లా నాల్గవతరగతి ఉద్యోగుల కార్యవర్గం

కర్నూలు, ఫిబ్రవరి 1: కర్నూలు జిల్లా నాల్గవ తరగతి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఈ నెల 16న ఇక్కడ సమావేశమైనది. 1976—78 సంవత్సరాలు వరకు కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నుకోబడ్డారు.

అధ్యక్షులు, శ్రీ జి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు: శ్రీ పాపయ్య, శ్రీ విఠోభరావు, కార్యదర్శి: శ్రీ ఆర్. పాపయ్య, కోశాధికారి: శ్రీ బి. ఆనంద్, సంయుక్త కార్యదర్శులు: శ్రీ ఎన్.టి. జహీర్‌అహ్మదు, శ్రీ ఎ. రంగప్ప.

ఈశ్వర్‌బాబా మాయలు! అమ్మాయిలతో లీలలు!! ఈనాటి బాబాల రహస్యాలను బైటపెట్టిన చిత్రం! నేడు 4 ఆటలు!
సినిమా

సుందర్‌లాల్ నహతా సమర్పించు
త్వరలో!
పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు - భారతి
పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు - రాజశ్రీ
మరియు చలం గుమ్మడి తదితరులు


ఫిబ్రవరి 7న
పద్మశ్రీ అక్కినేని రామారావు
కలర్
నిర్మలా...

ఇద్దరు అమ్మాయిల ప్రేమకే కాదు! లక్షలాది ప్రజల హృదయాలను దోచుకున్న సోగ్గాడు
సోగ్గాడు
సోగ్గాడు
సోగ్గాడు
అక్కినేని నాగేశ్వరరావు
అక్కినేని నాగార్జున
నిర్మాత: విజయా మధుసూదన్ రెడ్డి

ముగింపు! ముగింపు! ముగింపు!
మహిళా లోకం అంటే ఏమిటో? మహిళా లోకం అంటే అదా! అదికాదండి! ఈ సంవత్సరము నూతన మహిళా సంవత్సరం అంటున్నారు. అంటే ఎక్కడో లేదండి. అది ఇక్కడే ప్రిన్స్ షోరూమ్ లోనే! ఎందుకో తెలుసా! చీరలపై సెక్షన్ ముగింపు సందర్భంలో 10% నుంచి 40% వరకు తగ్గించి ఇచ్చే అవకాశం కల్పించారట ఏమిటా ఆలస్యం! త్వరపడండి సరుకువున్నంతవరకే అబ్బ! ఈ అవకాశం పోతే మళ్ళీ రాదండి. వచ్చి మీ సొమ్మునంతా ఆదా చేసుకోండి.
ప్రిన్స్ షోరూమ్ ఫోను: 77801 బీసెంటురోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2.

హిందుస్థాన్ జింక్ లిమిటెడ్

(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

విశాఖపట్నం జింక్ శుద్ధి కర్మాగారం పోస్టు,
విశాఖపట్నం - 530015.

No 100 92) Z 76-Adm dt. 28 1-1976

ఈ క్రింది ఖాళీల భర్తీ ఏయుటకు ఈ దిగువ పేర్కొన్న అర్హతలు గల భారతీయులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఎలక్ట్రికల్ ఫిట్టర్ అండ్ కేబుల్ జాయింటర్: ఒక ఖాళీ | కాంట్రాక్టికము.

జీతం: నెలసరి రన్నారిడేటెడ్ వేతనము రు. 362=20. ప్రతి ఆరు నెలలకు. జీతం వ్యయప్రమాణము సవరించి వేతన స్కేలుపైన పూర్వపటి లోబడి ఉండును. పెన్షనుతోబాటు, కరువు అలవెన్సులు ఏర్పాటు చేసిన గృహములో గాని లేక నివాస వసతితో పాటు ఇవ్వబడితే, కన్వీయెన్సు అలవెన్సును లేదా గుర్తింపబడిన విశాఖపట్నం మునిసిపల్ సంవత్సరాలలో నివసించేటట్లయితే కంపెనీ నిబంధనల మేరకు కంపెన్‌సేటరీ అలవెన్సును పొందుటకు అర్హతగలిగి ఉండును.

అర్హతలు అనుభవము:

(i) ముఖ్యమునవి: ఐ. టి. ఐ. సర్టిఫికెట్‌లోబాటు, హెచ్. టి. మరియు ఎల్. టి. కేబుల్స్, పి. ఐ. ఎల్. సి., పి. వి. సి. కేబుల్స్‌లు జాయింటింగ్ పనులలో కనీసము 6 నెలల అనుభవము కలిగి ఉండవలెను. హెచ్. టి. మరియు ఎల్. టి. పేపర్ ఇన్సులేటింగ్ మరియు పి. వి. సి. కేబుల్‌లో అనుభవమునకు సంబంధించి విద్యుచ్ఛక్తి బోర్డులు లేదా భారీ పరిశ్రమలు నుండి సర్టిఫికేట్ పొంది ఉండవలెను. (లేదా) నాన్ ఐ. టి. ఐ. లు పై తెలిపిన అనుభవము కనీసము 9 సంవత్సరములు కలిగి ఉండవలెను.

(ii) ఉండదగినవి: మోటార్లు, స్విచ్ గేర్లు వంటి విద్యుత్ యంత్రముల పనులలో అనుభవము మరియు పై యంత్రసామగ్రిని మరమతులు చేయుట, మెయింటెనెన్సు చేయుట తెలిసి ఉండవలెను.

వయసు: 35 సంవత్సరములలోపు.

అర్హతలు గల అభ్యర్థులు ఈ క్రింది వివరములతో గల దరఖాస్తులు దాఖలు చేయవలెను:

1. పూర్తి పేరు (పెద్ద అక్షరములో)
2. తండ్రి పేరు
3. పుట్టిన తేది
4. ప్రస్తుత చిరునామా
5. శాశ్వత చిరునామా
6. అర్హతలు
7. అనుభవము

గవర్నమెంటు, క్వాజీ గవర్నమెంటు డిపార్టుమెంటులలోనూ, ప్రభుత్వ యాజమాన్య సంస్థలలోనూ పనిచేస్తున్నవారు తమపై అధికార్ల ద్వారా తమ దరఖాస్తులను పంపవలెను.

అర్హతలు, వయసు, అనుభవము వగైరాలకు అనెక్జు చేసిన దరఖాస్తు కాపీలతో బాటు దరఖాస్తులు అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్, విశాఖపట్నం, జింక్ స్మెల్టర్, హిందూస్థాన్ జింక్ లిమిటెడ్, విశాఖపట్నం-530015వారికి 15-2-1976న, ఆలోపుగా అందవలెను

(సం) కె. షణ్ముఖవేల్
అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్

మీరూ ధరించండి 553
మీరు పెట్టే బడ్జెటుకు మించిన విలువను పొందండి
Lavanya 2 x 2 మరియు mysore queen పైజామా క్లాత్
MYSORE మైసూర్ పైజామా క్లాత్
ravikumar రవికుమార్
THOMAS/DCM/775/Tel

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by Nageswara Rao at the Andhra Patrika Press, Lasbee Bagh, Hyderabad-29, Editor: S. Radhakrishna, Phones 36992, 35867.